


పెన్ పవర్
తెలంగాణ రౌండప్

# షాన్‌దార్‌గా "షాలోమ్" అక్రమ నిర్మాణాలు




## రోడ్డు పర్మిషన్ లేదు.. బిల్డింగ్ పర్మిషన్ రాదు.. విద్యాశాఖ అనుమతి కూడా లేదు..

- సార్లు పట్టించుకోరు..! చర్యలు తీసుకోరు..! అంతా ఒకటే దందా..?
- అనుమతులు లేకున్నా..! సీజ్‌చేసినా కొనసాగుతున్న పనులు..!
- అధికారుల అండ ఉందా..? అధికారపార్టీ నాయకుల హస్తం ఉందా..?
- తాజా హోటల్ పక్కన కూడా ఓ పనికిమాలిన నేత సిఫార్సులేనట..
- వీళ్ళు రాజకీయాల్లో కొనసాగేది.. ఇందుకేనేమో అని విమర్శలు..?

బౌరంపేట్ "షాలోమ్ ఇంటర్నేషనల్ స్కూల్" అక్రమ నిర్మాణాల వ్యవహారంలో, ఆరంభం నుండి టౌన్‌ప్లానింగ్ అధికారులే కీలకంగా సహకరిస్తున్నారని స్పష్టమవుతుంది.. బుహుశా ఈ స్కూల్ నిర్మాణం చేపట్టాలంటే 'హెచ్‌ఎండిఏ'లో ఓ దరఖాస్తు చేసుకోమని అధికారులే తప్పుడు సలహాలు ఏమైనా ఇచ్చారా..? అన్న ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి.. 40 అడుగుల రోడ్డు లేకుండానే.. నిర్మాణ అనుమతుల కోసం 'హెచ్‌ఎండిఏ'కు దరఖాస్తు చేసుకున్నారు.. పర్మిషన్ రాకుండానే పనులు చేపట్టారు.. మరోవైపు స్కూల్ అవతల వైపు ఉన్నది కనెక్టివిటీ రోడ్డు కూడా కాదు..! ఒకవేళ అలాగైనా అయితే ఏదో సాకుతో కాళ్ళవేలా పడి 40 ఫీట్ల రోడ్డును సాధించే వారేమో..! ఇప్పుడు దానికి కూడా అవకాశం లేదు.. షాలోమ్ స్కూల్ దాటితే కత్వ చెరువులోకి వెళ్లాల్సిందే.. కనీసం అవతల "కనెక్టివిటీ" రోడ్డైనా ఉంటే, బౌరంపేట్ వ్యాసా పాఠశాల లెక్కన దొడ్డిదారి ప్రయత్నాలైనా చేసేవారు.. కానీ ఈ 'షాలోమ్ ఇంటర్నేషనల్ స్కూల్' వ్యవహారంలో40 అడుగుల రోడ్డుకు అవకాశమే లేదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.. ఏ అనుమతులు లేకుండానే, టౌన్‌ప్లానింగ్ అధికారుల సహకారం కూడా లేకుండా ఇదంతా సాధ్యమేనా..? దుండిగల్ సర్కిల్-59 సిఎంసి టౌన్‌ప్లానింగ్‌లో ఇంత బహిరంగంగా అక్రమ నిర్మాణాల దందా కొనసాగుతుంటే..! సిఎంసి కమిషనర్ మౌనంపై, పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 24:

- దుండిగల్ సర్కిల్-59 సిఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారుల దోబూచులాట..
- డిప్యూటీ కమిషనర్ సమక్షంలోనే షాలోమ్ స్కూల్ సీజింగ్ వ్యవహారం..
- సీజ్‌చేసిన అదే 'షాలోమ్ ఇంటర్నేషనల్ స్కూల్'లో దర్జాగా పనులు..
- అట్టహాసంగా సీజ్ చేశారు..! సీజ్ తొలగించి అవలీలగా కట్టుకుంటున్నారు..?
- ఏ అనుమతులూ లేవు..! వచ్చే అవకాశమూ లేదు..! అయినా ఏ ధైర్యం..?
- ఎంతసేపూ అక్రమార్కులకు అనుకూలంగా సీజింగ్ ప్రక్రియ.. వీళ్ళు అధికారులేనా..?
- చర్యల ప్రస్తావనకు చెక్ పెడుతున్న టౌన్‌ప్లానింగ్.. వీళ్ళ ప్లానింగే కరప్షన్..?

-4లో



ఈనెల 11న డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో షాలోమ్ స్కూల్ సీల్ వేసిన దృశ్యం..



అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌కు వేసిన సీల్ తొలగించిన షాలోమ్ స్కూల్ యాజమాన్యం..

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# డ్రైనేజీ నీటి పారకంతో..! పత్తికుంట చెరువు దుర్గంధం..

## చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్..



- 11 ఎకరాల పత్తికుంట చెరువు కాలుష్య బారిన..
- డ్రైనేజ్ నీటితో పరిసర ప్రాంతాలకు దుర్వాసన వ్యాప్తి..
- గుర్రపు డెక్క పెరిగి ప్రజలకు ఇబ్బందులు పైప్‌లైన్ మళ్లించాలని డిమాండ్..
- పూడికతీత, నీటి శుభ్రత పనులు చేపట్టాలని సతీష్ విజ్ఞప్తి..

-5లో


# తీవ్ర ఎండల్లో దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ..




- సుశీలమ్మ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం చేపట్టిన అన్నదమ్ములు..
- మజ్జిగ పంపిణీలో తండ్రి కొడుకులు, కోలా రవిందర్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్..

-5లో

# షాన్‌దార్‌గా "షాలోమ్" అక్రమ నిర్మాణాలు..



స్కూల్ బిల్డింగ్ బ్లాక్‌ను ఈనెల 11న డిప్యూటీ కమిషనర్ సమక్షంలో సీల్ దృశ్యం..



సీల్‌ను బేఖాతర్ చేస్తూ, అక్రమ నిర్మాణంలో యథేచ్ఛగా పనులు..




**బౌరంపేట్ షాలోమ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణమే, అధికారుల చేతివాటానికి ప్రత్యేక ఉదాహరణగా పలువురు ఆరోపిస్తున్నారు.. అక్కడ ఏ వెంచర్ లేదు.. 40 అడుగుల రోడ్డు లేదు.. సంబంధిత షాలోమ్ స్కూల్‌కు విద్యాశాఖ అనుమతి కూడా లేదని సంబంధిత అధికారులే చెబుతున్నారు.. నిర్మాణాలకు పర్మిషన్ లేదని టౌన్‌ప్లానింగ్ అధికారులే స్పష్టతను ఇస్తున్నారు.. ఈనెల 11న అధికారులు తనిఖీలు చేపట్టి అట్టహాసంగా సీజింగ్ ప్రక్రియను ముగించారు.. మరోవైపు రోడ్డుకు అనుమతి లభించే అవకాశం 100 శాతం లేదని తెలుస్తోంది.. ఒకవైపు సర్వే నెం.166 ప్రభుత్వ భూమి.. మరోవైపు అవతల కనెక్టివిటీ రోడ్డుకు బదులు చెరువు ఉంది.. దీంతో ఏమాత్రం రోడ్డు వేయడానికి అవకాశం లేదు.. తప్పుడు అధికారుల సలహాతో, డబ్బును వెదజల్లితే తప్ప అవకాశం లేదట.. హెచ్‌ఎండిఏ అనుమతులు లభించాలంటే '40' ఫీట్ల వెడల్పు రోడ్డు తప్పనిసరి.. అందుకే అటు స్కూల్‌కు విద్యాశాఖ అనుమతి, నిర్మాణాలకు హెచ్‌ఎండిఏ అనుమతులు ఇవ్వరని తెలిసిన "షాలోమ్ ఇంటర్నేషనల్ స్కూల్" యాజమాన్యం టౌన్‌ప్లానింగ్ అధికారులను మేనేజ్ చేసి, అక్రమ కట్టడాల పనులు వేగవంతం చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు..**







- 3 పేజి తరువాయి

దుండిగల్ సర్కిల్-59 సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బౌరంపేట్‌లో 'షాలోమ్ ఇంటర్నేషనల్ స్కూల్'కు, అటు విద్యాశాఖ నుండి, ఇటు మున్సిపల్ నుండి సంపూర్ణ సహాయ సహకారాలు అందుతున్నట్టు తేటతెల్లం అవుతుంది.. హెచ్‌ఎండిఏ నుండి ఎలాంటి అనుమతులు లేకపోయినా..! అక్రమ నిర్మాణాలు సాఫీగా కొనసాగటం గమనార్హం..! షాలోమ్ స్కూల్‌కు కూడా ఎలాంటి అనుమతులు లేవని స్వయంగా దండిగల్ విద్యాధికారి పేర్కొనడం విశేషం.. ఈ రెండు శాఖలకు చెందిన సంబంధిత అధికారులు, అక్రమంగా షాలోమ్ స్కూల్‌కు సహకరించడంపై తీవ్రంగా ప్రశ్నలు తలెత్తుతున్నాయి..ఈ వ్యవహారంలో భారీ మొత్తంలో ముడుపులు ఏమైనా ముడితేనే, ఇంత బరితెగించి అక్రమ నిర్మాణాలు చేపట్టే అవకాశం ఉందని, సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. షాలోమ్ స్కూల్‌కు ఏ పర్మిషన్‌లు ఉన్నాయని "అడ్మినిస్ట్రేషన్ బ్లాక్" నిర్మించారు..? ఏ అనుమతులు ఉన్నాయని పాఠశాల భవన నిర్మాణం నిరాటంకంగా కొనసాగుతుంది..?

డిప్యూటీ కమిషనర్ (గత)కు, ప్రస్తుత టౌన్‌ప్లానింగ్ అధికారికి, ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేసినా.. "పిల్లర్‌ల దశనుండి" ఈ స్థాయికి నిర్మాణం ఎలా చేపట్టారు..? ప్రస్తుత నూతన డిప్యూటీ కమిషనర్ సమక్షంలోనే చట్టప్రకారం సీజ్ చేసినప్పటికీ, నిర్మాణాలు ఎలా కొనసాగుతున్నాయి..? అధికారులు ఏ మేరకు ఒప్పందం కుదుర్చుకున్నారు..? అన్న ప్రశ్నలు బలంగా వినిపిస్తున్నాయి..

# తీవ్ర ఎండల్లో దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ..


కోలా శ్రీకాంత్ ముదిరాజ్ చేతులమీదుగా మజ్జిగ పంపిణీ..

- ●సుశీలమ్మ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం చేపట్టిన అన్నదమ్ములు..
- ●మజ్జిగ పంపిణీలో తండ్రి కొడుకులు, కోలా రవిందర్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, మే 24:** మండు టెండలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులకు, పాదచారులు, వాహన దారుల దాహార్తిని తీర్చేందుకు సూరారం ప్రాంతంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.. తమ తల్లి స్వర్గీయ సుశీలమ్మ జ్ఞాపకార్థంగా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమం చేయాలనే సంకల్పంతో అన్నదమ్ములు కలిసి ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ కార్యక్రమాన్ని వారి కుమారుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఎండల తీవ్రత తగ్గేంతవరకు ప్రతిరోజూ వివిధ కూడళ్లు, చౌరస్తాలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రజలకు ఉచితంగా మజ్జిగ అందించాలని నిర్వాహకులు నిర్ణయించారు. ఇందులో భాగంగా రెండవ రోజు సూరారం కాలనీ హోమ్ జెండా వద్ద, సూరారం చౌరస్తా తోపాటు పలు ప్రాంతాల్లో ప్రజలకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు.. ఎండలతో అలసిపోయిన ప్రయాణికులు, కార్మికులు, వృద్ధులు ఈ మజ్జిగను స్వీకరించి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ గ్లాసులు వినియోగించకుండా పేపర్ గ్లాసులను ఉపయోగించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. సమాజ సేవ తోపాటు పర్యావరణ హిత చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు ప్రశంసించారు.. ఈ కార్యక్రమంలో ఆత్నూర్ మండల మాజీ ఎంపీటీసీ వీరేశం, సూరారం గ్రామ మాజీ వార్డ్ సభ్యులు బైండ్ల నరసింహ పాల్గొన్నారు. గతంలో గ్రామ పంచాయతీలోనక సర్పంచ్ తోపాటు ఎనిమిది మంది వార్డు సభ్యులుగా పనిచేసిన వారిలో ప్రస్తుతం జీవించి ఉన్న ఏకైక వ్యక్తి నరసింహ ఒకరుగా కోలా రవిందర్ ముదిరాజ్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పాల్గొనడం నిర్వాహకులకు భావోద్వేగ క్షణంగా మారింది. ఆయన పాల్గొనడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని నిర్వాహకులు తెలిపారు.. ప్రజలకు ఉపశమనం కలిగించే ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలవాలని స్థానికులు అభిప్రాయపడ్డారు



మజ్జిగ పంపిణీ చేస్తున్న కోలా రవిందర్ ముదిరాజ్

పత్తికుంట చెరువు..





బాచుపల్లి పత్తికుంట చెరువు వద్ద సామాజిక వేత్త ఆకుల సతీష్..

# డ్రైనేజీ నీటి పారకంతో..!

# పత్తికుంట చెరువు దుర్గంధం

## చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్..

- 11 ఎకరాల పత్తికుంట చెరువు కాలుష్య బారిన..
- డ్రైనేజ్ నీటితో పరిసర ప్రాంతాలకు దుర్వాసన వ్యాప్తి..
- గుర్రపు డెక్క పెరిగి ప్రజలకు ఇబ్బందులు పైప్‌లైన్ మళ్లించాలని డిమాండ్..
- పూడికతీత, నీటి శుభ్రత పనులు చేపట్టాలని సతీష్ విజ్ఞప్తి..

**దుండిగల్, పెన్ పవర్, మే 24:** ఒకప్పుడు మంచినీటి వనరుగా ఉన్న బాచుపల్లి పత్తికుంట చెరువు ఇప్పుడు డ్రైనేజ్ మురుగు నీటితో కాలుష్యానికి కేంద్ర బిందువుగా తయారైందని, సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ ఆందోళన వ్యక్తం చేశారు. చెరువును కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.. బాచుపల్లి హిల్ కౌంటీ ఎదురుగా ఉన్న దాదాపు 11 ఎకరాల విస్తీర్ణం గల పత్తికుంట చెరువు 2020 వరకు మంచినీటి చెరువుగానే ఉండేదని, సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ తెలిపారు. అయితే నిజాంపేట్ కార్పొరేషన్ ఏర్పడిన అనంతరం పై ప్రాంతాల నుండి వచ్చే డ్రైనేజ్ నీటిని పైప్‌లైన్ ద్వారా చెరువులోకి మళ్లించడం వల్ల ప్రస్తుతం చెరువు పూర్తిగా కాలుష్యానికి గురై, భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయని ఆరోపించారు.. ఏడాది మొత్తం డ్రైనేజ్ నీరు చెరువులోకి పారుతుండటం కారణంగా గుర్రపు డెక్క విపరీతంగా పెరిగి, దుర్వాసన వ్యాపిస్తుందని, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.. చెరువులోకి డ్రైనేజ్ నీరు చేరకుండా తక్షణమే డ్రైనేజ్ పైప్‌లైన్‌ను రాజీవ్ గాంధీ నగర్ వరకు పొడిగించి మళ్లించాలని డిమాండ్ చేశారు.. అదేవిధంగా చెరువులో గుర్రపు డెక్క తొలగించి, పూడికతీత పనులు చేపట్టాలని, తద్వారా చెరువును పరిరక్షించవచ్చని పేర్కొన్నారు. దీనికి సంబంధించి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, నిజాంపేట్ సర్కిల్ సిఎంసి అధికారులు ప్రత్యేక నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆకుల సతీష్ కోరారు.. ఈ కార్యక్రమంలో సభ్యులు హనుమయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు.





డ్రైనేజీ నీరును పత్తికుంట చెరువులోకి పారుతున్న దృశ్యం..

## నార్సింగి పోలీసుల అదుపులో స్పీడ్ డ్రైవర్... ORR పై 200 కిలోమీటర్ల స్పీడుతో కారు నడిపింది ఇతడే..

**హైదరాబాద్ పెన్ పవర్:** ఔటర్ రింగ్ రోడ్డుపై అత్యంత ప్రమాదకరంగా 200 కిలోమీటర్లకు పైగా స్పీడుతో కారు నడిపి.. ఆ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు నసింగి పోలీసులు. నార్సింగి టోల్ గేట్ నుండి టీజీపీఏ టోల్ గేట్ వైపు మే 10న ఉదయం సుమారు 10:30 గంటలకు వాహన తాత్కాలిక రిజిస్ట్రేషన్ నంబర్ "TGTR2026" కలిగిన వోక్స్‌వ్యాగన్ కారును ఓ వ్యక్తి అత్యంత వేగంగా, నిర్లక్ష్యంగా నడిపినట్లు సాయిరామ్ ఫిర్యాదు చేశారు. ఈ ఘటనను మొబైల్‌లో చిత్రీకరించి "యశ్వంత్ రెడ్డి" పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌లోడ్ చేసినట్లు గుర్తించారు పోలీసులు.సాయిరామ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడు యస్వంత్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో నిందితుడిని యశ్వంత్ రెడ్డి (32), ప్రైవేట్ ఉద్యోగి, మణికొండ అల్కాపూర్ టౌన్‌షిప్,నివాసిగా గుర్తించారు.

ఏప్రిల్-2026లో వోక్స్‌వ్యాగన్ కారును కొనుగోలు చేసిన యస్వంత్, వాహనం పనితీరును పరీక్షించేందుకు ORR పై సుమారు 200 కిలోమీటర్ల వేగంతో నడిపినట్లు పోలీసుల విచారణలో అంగీకరించాడు. యస్వంత్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడు వాడిన కారును కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఇలాంటి ర్యాష్ డ్రైవింగ్, ప్రమాదకర స్టంట్లు చేసి వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు పోలీసులు. ఈ తరహా చర్యలు అమాయక ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించి ప్రాణాంతక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని పేర్కొన్నారు.






## గార కుంట తండా రామాలయం నూతన కమిటీ ఎన్నిక ప్రధాన కార్యదర్శిగా గుగులోతు సందీప్ నాయక్




**పెన్ పవర్:**ఈరోజు గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామంలో కోదండ రామాలయం నూతన కమిటీ ఎన్నిక గ్రామ పెద్దల సమక్షంలో లాటరీ విధానంలో నిర్వహించడం జరిగింది రామాలయం నూతన కమిటీ రామాలయం అభివృద్ధి కొరకు పాటుపడాలని గ్రామ పెద్దలు నిర్ణయించిన విధివిధానాలను పాటించి ఆలయ అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరారు ఈ కార్యక్రమంలో నూతన కమిటీ చైర్మన్ గా

). శ్రీను నాయక్ చైర్మన్
2). సైదా నాయక్ వైస్ చైర్మన్
3). సందీప్ నాయక్ ప్రధాన కార్యదర్శి
4). కరుణాకర్ కోశాధికారి
5). రాజు నాయక్ కార్యదర్శి
6). రవీందర్ నాయక్ కార్యదర్శి

ఈరోజు గ్రామ పెద్దల సమక్షంలో అన్యూహమైన రీతిలో చీటీలు తీసిలాటరీ విధానంలో వీరి ఎన్నిక జరిగింది ఎన్నికకు సహకరించిన గ్రామ పెద్దలకు యువకులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపినారు

## చేగుంట పాఠశాల 2007-08 పూర్వ విద్యార్థుల సమ్మేళనం,



**పెన్ పవర్:** చేగుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట 2007 -08 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చేగుంట మండలంలోని వడియారం లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు 18 సంవత్సరాల తర్వాత ఒకరినొకరు కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు బాలకృష్ణ, గర్దాస్ మనోహర్ రావు, చల్లా లక్ష్మణ్, రాజేశ్వరి,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి.

**జిల్లా కలెక్టర్ అంకిత్.**




**పెన్ పవర్:**మే, 25 వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.

ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# గిరిజనుల హక్కుల సాధన కోసం చలో హైదరాబాద్



**భీల్యానాయక్ తండాలో ఎల్‌హెచ్‌పీఎస్ కరపత్రాల ఆవిష్కరణ**

**కేంద్ర కమిటీ సభ్యులు బానోతు వెంకట్రాశీ నాయక్**

**పెన్ పవర్:** మఠంపల్లి మండల పరిధిలోని భీల్యా నాయక్ తండా గ్రామంలో ఆదివారం లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో ఈనెల 26న నిర్వహించనున్న "చలో హైదరాబాద్ గిరిజన మహా ధర్నా" కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ కమిటీ అధికార ప్రతినిధి బాణోతు వెంకట్రాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులు, ముఖ్యంగా లంబాడి బంజారా సమాజం అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల హక్కుల సాధన, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో లంబాడి బంజారాలకు మంత్రి పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు. గిరిజన ఉద్యోగులకు అన్యాయం జరుగుతున్న 317 జీవోను సవరించాలని, అలాగే 610 జీవోలో ఉన్న లోపాలను సరిదిద్దాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్ట్ పనుల్లో 10 శాతం రిజర్వేషన్ విధానాన్ని అమలు చేసి గిరిజన యువతకు అవకాశాలు కల్పించాలని కోరారు. వేలాదిమంది గిరిజన విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఎస్టీ కార్పొరేషన్‌కు వెయ్యి కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ప్రతి తండాకు సంవత్సరానికి రూ.25 లక్షల అభివృద్ధి నిధులు కేటాయించి రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు మూడు లక్షల ఎకరాలకు పైగా ఫారెస్ట్ భూములు సాగు చేస్తున్న పేద గిరిజన లంబాడీలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

స్థానిక సిమెంట్ పరిశ్రమలు మరియు ప్రైవేట్ కంపెనీల్లో గిరిజన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తీసుకొచ్చిన జీవో నెంబర్ 4, 29లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే 2015 సంవత్సరం నుండి 2024--25 వరకు ఎస్టీ సంక్షేమం కోసం కేటాయించిన సుమారు రూ.60 వేల కోట్ల నిధులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు 25 శాతం సీట్ల కేటాయింపు విధానాన్ని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

గిరిజనుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ మహా ధర్నాను విజయవంతం చేయాలని, పెద్ద ఎత్తున గిరిజనులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజన నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలను కాల్చవద్దని గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.

మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు వంద శాతం పూర్తి చేయాలి : మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.

సన్‌ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే ఏర్పాట్లు చేయాలి.




**పెన్ పవర్:**,పంట అవశేషాలను కాల్చకుండా ప్రతి గ్రామంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ పాల్గొన్నారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా సమర్థవంతంగా నిర్వహించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు .

ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు.

పట్టణాభివృద్ధిలో వాయు కాలుష్య నియంత్రణ అత్యంత కీలకమని, పంట అవశేషాలను పొలాల్లో కాల్చడం వాయు కాలుష్యానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా మారిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దీనివల్ల కాలుష్యంతో పాటు పక్క పొలాలకు మంటలు వ్యాపించి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు.

ప్రతి గ్రామంలో టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు పంట అవశేషాలను కాల్చవద్దని విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత కూడా ఎవరైనా పంట అవశేషాలను కాల్చేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు వంద శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హమాలీలు, రవాణా వంటి సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వంద శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని అన్నారు .

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, వరి కొయ్యలను కాల్చకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మహిళా సంక్షేమ వారోత్సవాలను సజావుగా నిర్వహించాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫిడెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, డి సి ఓ శ్రీనివాస్ , డి సి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, మెప్మా పీడీ రాజేష్, ఆర్టీసీ డిఎం, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై, దుబ్బాక ఎమ్మెల్యే ఆగ్రహం,



**పెన్ పవర్:**చేగుంట నర్సింగ్ మండలాల్లో వివిధ గ్రామాల రైతులు తీవ్ర ధాన్యం కొనుగోలు కేంద్రాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఇరవై రోజులుగా రైతులు వేచిచూస్తున్నప్పటికీ.. సరిపడా లారీలు లేకపోవడం, కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎంఆర్ఓ, ఏఓలకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు. వడదెబ్బల కారణంగా ఇద్దరు రైతులు అస్వస్థతకు గురైన ఘటనలను ప్రస్తావిస్తూ, రైతులు తీవ్ర మానసిక వేదనలో ఉన్నారని తెలిపారు. "మా ధాన్యాన్ని కొనకపోతే ఆత్మహత్యలు చేసుకుంటాం, ధాన్యానికి నిప్పంటిస్తాం" అనే స్థితికి రైతులను నెట్టివేసిందని ప్రభుత్వంపై మండిపడ్డారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి, సంబంధిత మంత్రులు, అధికారులు ఎవరూ రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

?ఈ ప్రాంతంలో భారీగా వరి దిగుబడి వచ్చినప్పటికీ, ఉన్న ఎనిమిది రైస్ మిల్లుల్లో కూడా ధాన్యం సక్రమంగా దింపడం లేదని, దింపిన చోట్ల కిలోకు కిలోన్నర వరకు తరుగు పేరుతో కోతలు వేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ విషయంపై జిల్లా సివిల్ సప్లై అధికారులు, కలెక్టర్ స్పందించి రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై ధర్నాలు చేసినా, వినతిపత్రాలు ఇచ్చినా ప్రభుత్వం స్పందించడం లేదని, బీఆర్ఎస్ పార్టీ రైతుల తరపున పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు. మరో రెండు మూడు రోజుల్లో మొత్తం ధాన్యాన్ని ఎత్తకపోతే అసెంబ్లీ ముట్టడికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఏ గ్రామంలో ఎంత ధాన్యం వస్తుంది, రైస్ మిల్లుల సామర్థ్యం ఎంత అనేది ముందస్తు ప్రణాళికతో పనిచేసేవాళ్లమని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతుల బాధలను పట్టించుకోకుండా కేవలం సమావేశాలు, ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

## సారపాకలో మరో గుర్తుతెలియని వ్యక్తి మృతి.. వడదెబ్బ అనుమానం




**పెన్ పవర్:**సారపాక ప్రధాన సెంటర్‌లో మరో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. తీవ్ర ఎండలు, అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బతో మరణాలు పెరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం, ప్రగతి బుక్ స్టాల్ ఎదురుగా ఉన్న శ్రీ కనకదుర్గ మ్యాచింగ్ సెంటర్ షాపు ముందు ఓ వ్యక్తి వాంతులు చేసుకొని మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. ఇదే ప్రాంతంలో శనివారం కూడా రక్తపు వాంతులు చేసుకొని భద్రాచలానికి చెందిన మరో వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం.

తీవ్ర ఎండల నేపథ్యంలో సారపాక, తాళ్లగొమ్మూరు పంచాయతీలు వెంటనే చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతి ఒక్కరూ బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుని ఎక్కువగా మంచినీళ్లు తాగాలని సూచిస్తున్నారు.

స్థానికులు, పోలీసులు ఘటనపై వివరాలు సేకరిస్తున్నారు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని కోరుతున్నారు.

## 50 శాతం సబ్సిడీపై జీలుగులు

- మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్

**పెన్ పవర్:**చేగుంట మండలంలో వ్యవసాయ ఆఫీస్ లో పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగపడే జీలుగ విత్తనాలు 50 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తెలిపారు. వర్షాకాలం పంటల సాగుకు ముందు భూసారాన్ని పెంచేందుకు ఈ పచ్చిరొట్ట ఎరువులు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. మార్కెట్‌లో 30 కిలోల జీలుగ విత్తనాల బస్తా పూర్తి ధర రూ. 4,905 కాగా, ప్రభుత్వం కల్పిస్తున్న 50 శాతం సబ్సిడీ పోను రైతులు కేవలం రూ. 2,451 చెల్లించి ఈ విత్తనాలను పొందవచ్చునని వివరించారు. ఈ సబ్సిడీ విత్తనాలు కావలసిన మండల పరిధిలోని రైతులు తమ పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్ కార్డులను తీసుకువచ్చి విత్తనాలను పొందాలని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తెలిపారు,

# 1992 లింగాల గురుకుల పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**హైదరాబాద్ పెన్ పవర్:** సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, లింగాల మండలంలో 1992–93 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం తలకొండపల్లి మండలంలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు తమ బాల్య జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, విద్యాభ్యాస దశలో ఎదురైన అనుభవాలు, తీపి–చేదు సంఘటనలను పరస్పరం గుర్తుచేసుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో జరిగిన సభలు, సమావేశాలకు హాజరైన సందర్భాల్లో బాల్యంలో విద్యాభ్యాస సమయంలో ఎదురైన సమస్యలను ప్రస్తావిస్తూ, విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి విద్యార్థుల్లో చైతన్యం తీసుకువచ్చిన విషయాలను గుర్తుచేశారు. బాల్యమిత్రుల అనుబంధం విడదీయరానిదని, దానిని జీవితాంతం కొనసాగించాలని అన్నారు. అలాగే విధి నిర్వహణతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం, పిల్లల విద్య, సామాజిక బాధ్యతల పట్ల కూడా శ్రద్ధ చూపుతూ ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించి, అత్యవసర పరిస్థితుల్లో మిత్రులకు సహాయం అందించేందుకు నిధి ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే కుటుంబ సమేతంగా తరచూ కలుసుకోవడం, తమ మధ్య లేకపోయిన మిత్రుల కుటుంబాలను పరామర్శించడం వంటి అంశాలపై తీర్మానాలు చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో తహేర్ పాషా, కృష్ణయ్య, జంగయ్య, బాలస్వామి, ప్రసంగి, తిరుపతి, చిన్న నరసింహ, గుండె మల్లి, నాగేష్, శ్రీను, శివప్రసాద్, రాములు, పరంజ్యోతి తదితర బాల్యమిత్రులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత కోసమే కార్డెన్ సెర్చ్ : డీఎస్పీ అంజయ్య




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజల రక్షణ కోసమే కార్డెన్ సెర్చ్‌లు నిర్వహిస్తూ, ముమ్మర తనిఖీల ద్వారా సంఘవిద్రోహ శక్తుల ఆటలు కట్టించేందుకు కృషి చేస్తున్నామని వికారాబాద్ డీఎస్పీ అంజయ్య తెలిపారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గరీబ్‌నగర్ కాలనీలో డీఎస్పీ అంజయ్య, పట్టణ సీఐ రఘుకుమార్ ఆధ్వర్యంలో 100 మంది పోలీసులతో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ అంజయ్య మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో దొంగలు మరియు ఇతర నేర ముఠాలు పట్టణంలోని పలు కాలనీల్లో నివాసం ఉంటున్నాయని, వారి కార్యకలాపాలను అడ్డుకునేందుకు ఈ కార్డెన్ సెర్చ్‌లు చేపడుతున్నామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కొంతమంది వ్యక్తులు కాలనీల్లో తలదాచుకుని రాత్రి వేళల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారని, వారిని గుర్తించి పట్టుకునే చర్యల్లో భాగంగానే ఈ గాలింపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గరీబ్‌నగర్‌లో నిర్వహించిన తనిఖీల్లో సరైన పత్రాలు లేని 53 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. సంబంధిత వాహనాల యజమానులు అవసరమైన పత్రాలు చూపించి తమ వాహనాలను తిరిగి తీసుకెళ్లవచ్చని సూచించారు. అదేవిధంగా, ఒక ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అక్రమ వ్యాపారాలకు పాల్పడి గంజాయి, గుట్కా వంటి నిషేధిత మాదకద్రవ్యాల విక్రయాల ద్వారా యువతను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించేందుకు పోలీసులు నిరంతరం చర్యలు చేపడుతున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో వికారాబాద్ పట్టణ సీఐ రఘుకుమార్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోకాపేటలో భారీ అగ్నిప్రమాదం.. మూవీ టవర్స్‌లో ఎగసిపడుతున్న మంటలు



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఆదివారం సాయంత్రం కోకాపేటలోని మూవీ టవర్స్ అపార్ట్ మెంట్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ మంటలు క్రమంగా అపార్ట్మెంట్లోని ఫ్లాట్లకు వ్యాపించే అవకాశం ఉండటంతో.. అపార్ట్మెంట్ వాసులు భయంతో బయటికి పరుగులు తీశారు. సి – బ్లాక్ లోని సెల్లార్ మంటలు చెలరేగడంతో.. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారమివ్వగా.. ఫైరింజన్లు ఘటనా ప్రాంతానికి చేరుకుని మంటల్ని ఆర్పేందుకు శ్రమిస్తున్నాయి. కాగా.. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఏరియా పోలీసులు ఇప్పటికే ఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. ఈ అగ్నిప్రమాద ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జూన్ 2న పీఆర్సీ ప్రకటించాలి : సదానందం గౌడ్



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న ప్రభుత్వం పీఆర్సీని ప్రకటించాలని ఎస్టీయూ టియస్ రాష్ట్ర అధ్యక్షుడు జి. సదానందం గౌడ్ అన్నారు. ఆదివారం మన్నెగూడలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన సంఘ రాష్ట్ర తృతీయ కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. ఇటీవల ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు 51 శాతం ఫిట్మెంట్ తో పీఆర్సీ ప్రకటించాలని కోరారు. నూతన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు నూతనంగా ఉమ్మడి సర్వీస్ నిబంధనలు రూపొందించాలని, ఖాళీగా ఉన్న 600 కు పైగా ఎంఈవో పోస్టులు, 80 డిప్యూటీ ఈవో క్యాడర్ పోస్టులు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టో మేరకు సిపిఎస్ రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం బేసిక్ పే, సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో జీవో 190 ని అమలు చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న కుల గణన సర్వే పారితోషికం, సిపిఎస్ ఉపాధ్యాయులకు సంబంధించిన డిఏ బకాయిలను వెంటనే క్లియర్ చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న జిల్లా పరిషత్ జిపిఎఫ్. కు సంబంధించి వడ్డీ డబ్బులు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్, తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# మా డాడీ ఫైర్ బ్రాండ్...బీజేపీ ఎంపీ షాకింగ్ కామెంట్స్ !



**హైదరాబాద్ పెన్ పవర్:** ధర్మపురి అరవింద్. ఈ పేరు తెలంగాణా రాజకీయాలకు ఇపుడు సుపరిచితం. ఆయన గురించి తొలిగా తెలిసింది. 2019 ఎన్నికల్లో అప్పటి తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె సిట్టింగ్ ఎంపీ కవితను నిజామాబాద్ లో ఓడించి ఎంపీ కావడంతో అంతా ఎవరీయన అని ఆశ్చర్యపోయారు. అందులోనూ బీజేపీ నుంచి పోటీకి దిగి తెలంగాణాలో జెండా పాతడం, అది కూడా బీఆర్ఎస్ వరసగా రెండోసారి రాష్ట్రంలో గెలిచి తిరుగులేని స్థితిలో ఒక బలమైన ప్రాంతీయ పక్షంగా ఉన్న సందర్భంలో ఎదురు నిలిచి సీఎం కుమార్తె మీదనే గెలిచిన అరవింద్ ని అంతా రాజకీయ మొనగాడుగానే చూశారు. ఇక మొదటి సారి గెలుపు జాక్ పాట్ అనుకుంటే వరుసగా రెండోసారి 2023 లో కూడా అదే సీటు నుంచి పోటీ చేసి గెలిచిన అరవింద్ ని చూసిన వారు ఈయన సీరియస్ పొలిటీషియన్ అని నిర్ధారణకు వచ్చారు.

**డైనమిక్ లీడర్ గా :**

అంతే కాదు నిజామాబాద్ లో పట్టు సాధించి పాగా వేసేసారు అని కూడా డిసైడ్ అయిపోయారు. ఇలా రెండోసారి గెలవడమే కాకుండా తనదైన స్టైల్ లో రాజకీయం చేస్తూ దూకుడుగా ముందుకు సాగుతున్న ధర్మపురి అరవింద్ ఇపుడు కేంద్ర మంత్రి రేసులో కూడా ఉన్నారు. ఇంతకీ ఈ ధర్మపురి అరవింద్ కి రాజకీయ బ్యాక్ గ్రౌండ్ ఉంది. తండ్రి దిగ్గజ కాంగ్రెస్ నేత ఒకనాటి ఉమ్మడి ఏపీ పీసీసీ చీఫ్ ధర్మపురి శ్రీనివాస్ కుమారుడు అన్నది చాలా మందికి తెలుసో తెలియదో కానీ అరవింద్ మాత్రం కేరాఫ్ అడ్రస్ తో రాజకీయాల్లోకి రాలేదు అన్నది ఆయన ఎంచుకున్న పార్టీ ఆయన తీసుకునే నిర్ణయాలు చేసే ప్రకటనల బట్టి అర్థం అవుతోంది.

**డీఎస్ లోనూ ఫైర్ ఉంది :**

ఈ మాట వినడానికి కొత్తగా ఉంటుంది. ఎందుకంటే డీ శ్రీనివాస్ ఉమ్మడి కాంగ్రెస్ పీసీసీ చీఫ్ గా ఉన్నపుడు ఎంతో సౌమ్యంగా సాఫ్ట్ గా కనిపించేవారు. అంతే కాదు ఆయన రాజకీయ వ్యూహ రచనకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని మాటల కంటే చేతలలోనే తన సత్తా చూపించేవారు అని అనుకుంటారు. ఇదే ప్రశ్నను ఒక ప్రముఖ తెలుగు టీవీ చానల్ ఇంటర్వ్యూ సందర్భంగా ధర్మపురి అరవింద్ ని అడిగినపుడు మీరు చూసిన డీ శ్రీనివాస్ వేరు అని చెప్పడం ద్వారా షాక్ ఇచ్చారు. మా డాడీ ఫైర్ బ్రాండ్ అన్నది చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు అని ఫ్లాష్ బ్యాక్ చెప్పారు. అప్పట్లో కాంగ్రెస్ మంత్రి వర్గంలోనూ తనకు నచ్చని విషయాలు ఉంటే కేబినెట్ నుంచి ఆవేశంగా బయటకు వచ్చిన సందర్భాలు అనేకం ఉన్నాయని గతాన్ని రివీల్ చేశారు. విజయభాస్కరరెడ్డి సీఎం గా ఉండగా డీఎస్ మంత్రిగా చేసినపుడు తనకు నచ్చని వ్యవహారాల మీద ఏకంగా కేబినెట్ నుంచే బాయ్ కాట్ చేసి డీఎస్ బయటకు వచ్చారని కుమారుడు అరవింద్ చెబుతూంటే అవునా నిజమేనా అని ఈ తరానికి అనిపించక మానదు. అంతలా డీఎస్ దూకుడు రాజకీయాలు చేసేవారు కాబట్టే కాంగ్రెస్ లో నిలదొక్కుకున్నారు అని అనుకోవాల్సి కూడా ఉంది.

**స్పోర్ట్స్ మాన్ నేచర్ :**

తాను స్పోర్ట్స్ మాన్ అని బీజేపీ ఎంపీ అరవింద్ తన గురించి జనాలకు అంతగా తెలియని మరో విషయం చెప్పారు. తాను క్రికెట్ ఆటగాడిని అని రంజీ ట్రోఫీ దాకా ఆడాను అని చెప్పారు. తనలో ఈ దూకుడు స్పీడ్ ఫైర్ అంతా స్పోర్ట్స్ నుంచి వచ్చినదే అని చెప్పుకున్నారు తాను ఓపెన్ మైండ్ తో ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుతాను అని కూడా ఆయన చెప్పారు. బాల్ వేశామంటే వికెట్ అయినా పడాలి లేదా మూతి అయినా పగలాలి ఇదే క్రికెటర్ నైజం అన్నారు. తాను బాట్స్ మాన్ ని ఓపెనింగ్ బాట్స్ మాన్ గా తన క్రికెట్ ప్రస్థానం సాగిందని అన్నారు.

**బీజేపీలో స్పీడ్ :**

ధర్మపురి అరవింద్ బీజేపీలో ఫైర్ బ్రాండ్ గా ఉన్నారు. ఆయన ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడేస్తారు. సంచలనానికి ఎపుడూ తెర తీస్తూ ఉంటారు. ఆయన జోరు స్పీడ్ బీజేపీకి ఇపుడు అవసరం అని భావిస్తున్నారు.

బలమైన సామాజిక వర్గం నేపథ్యం, అలాగే ఎంతో ప్రతిష్ట కలిగిన రాజకీయ కుటుంబ నేపథ్యం, అరవింద్ ఓపెన్ మైండ్ తో చేసే పాలిటిక్స్ ఇవన్నీ కూడా బీజేపీకి అవసరమని భావించిన పక్షంలో ఆయనకు కేంద్ర మంత్రి పదవి దక్కడం ఖాయమని అంటున్నారు. మరి కొద్ది రోజులలో ఆయన రాజకీయ దశ ఏమిటి అన్నది తెలుస్తుందని అంటున్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అవినీతి అక్రమాలను బయటపెడతాం : తోకల శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని విలువైన ప్రభుత్వ భూములను కబ్జాచేసి, లే అవుట్లు వేసి విక్రయించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రభుత్వ భూములను కాపాడాలంటూ హైడ్రా కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌పై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆదివారం ఉప్పర్‌పల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అసైన్డ్ భూములు, ప్రభుత్వ స్థలాలు, టీఎన్‌జీవోస్ కాలనీలోని పార్కు స్థలాలు కబ్జా చేసిన విషయాన్ని మర్చిపోయారా అంటూ ప్రకాష్ గౌడ్‌ను ప్రశ్నించారు. ఘన్సీమియా గూడ, శంషాబాద్ ప్రాంతాల్లో రైతుల భూములను అన్యాయంగా లాక్కొని, గోల్డ్‌స్టోన్ సంస్థతో కుమ్మక్కై అక్రమ గోదాములు నిర్మించారని ఆరోపించారు. ఆ అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని హైడ్రా కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వాలని సూచించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలు తనకు తెలియవన్నట్లు హైడ్రా కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు. అప్పచెరువులోని షెడ్ల కూల్చివేత విషయంలో ప్రకాష్ గౌడ్ ముందుండి వ్యవహరించారని ఆరోపించారు. సుద్దపూసల మారిపల్లి చెరువు, నర్సబ్బాయి కుంట, పత్తికుంట, అప్పచెరువులను సుందరీకరించాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. పల్లె చెరువును సుందరీకరిస్తామని చెప్పి మాట తప్పిన ఎమ్మెల్యే వద్దకు స్థానికులు చెప్పులు అరిగేలా తిరిగినా పట్టించుకోలేదని విమర్శించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేసిన

, అక్రమాలను బయటపెడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నారగూడెం మల్లారెడ్డి, మల్లేష్ యాదవ్, వై. శ్రీధర్, కొమురయ్య, బొక్క బాల్‌రెడ్డి, విజయ్‌కుమార్, సందీప్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్‌పై జనసేన గురి... తొలి వ్యూహం అమలు



**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రేటర్ హైదరాబాద్‌పై జనసేన పార్టీ గురి పెట్టినట్లుగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. మరికొన్ని నెలల్లో డివిజన్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తన వ్యూహాలకు పదును పెట్టినట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు స్థానిక సమస్యలపై ఆ పార్టీ నాయకులు దృష్టి పెట్టారు. నిరంతరం ప్రజల్లోకి వెళుతున్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్నారు. అలాగే ఎవరైనా తమ హక్కుల కోసం పోరాటం చేస్తుంటే వారికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. తాజాగా గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ గుత్తేదారుల అసోసియేషన్ సభ్యుల వారి హక్కుల కోసం పోరాటం చేస్తున్నారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద గత రెండు రోజులుగా నిరాహార దీక్ష నిర్వహిస్తున్నారు.

**సెంట్రింగ్ కార్మికులు, గుత్తేదారుల అసోసియేషన్‌కు జనసేన మద్దతు**

అయితే ఈ దీక్షకు గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కార్మికులు, గుత్తేదారుల అసోసియేషన్ సభ్యులు జనసేనను మద్దతు కోరారు. దీంతో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఇందిరాపార్క్ ధర్నా ప్రదేశానికి వెళ్లారు. కార్మికులను పరామర్శించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. వారి న్యాయపరమైన డిమాండ్లకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాకుమాను లక్ష్మణ్ రావు, కొల్లా శంకర్, బోగాదివెంకటేశ్వరావు, వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, మాధవ్ రావు, బదే విశ్వేశ్వర్ రావు, చిట్టిబాబు, జనసైనికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఇలా పార్టీతో పాటు ఇతర కార్యక్రమాల్లో జనసేన నాయకులు బిజీ అవుతున్నారు. స్థానికంగా బలోపేతం కృషి చేస్తున్నారు. హైదరాబాద్ డివిజన్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేయబోతోందనే సంకేతాలు ఇప్పటి నుంచే ఇస్తున్నారు. దీంతో హైదరాబాద్‌లో జనసేన వ్యూహాలు చర్చనీయాంశంగా మారాయి. చూడాలి మరి జనసేన పార్టీ ఎంత వరకూ సక్సెస్ సాధిస్తుందో.

# వైసీపీ బీఆర్ఎస్.... ఇదే లాస్ట్ చాన్స్ ?

ఏపీలో వైసీపీ తెలంగాణాలో బీఆర్ఎస్ ఈ రెండు పార్టీలూ ఒకే పడవలో ప్రయాణం చేస్తున్నాయి. రెండూ ఒకే సమయంలో అధికారంలో కొనసాగాయి. అలాగే ఒకేసారి ఓటమిని అందుకున్నాయి. ఈ రెండు పార్టీల అధినాయకత్వాలకు మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో వైసీపీ అధినేత జగన్ కి మంచి దోస్తీ ఉందని కూడా ప్రచారంలో ఉన్న మాట. ఇక రాజకీయ విధానాలు వ్యూహాలు ఆలోచనలు కూడా ఈ రెండు పార్టీలదీ ఒకేలా ఉంటుందని అంటారు. అదే సమయంలో ఈ రెండు పార్టీలూ పోరాడుతున్న అధికార పార్టీలు కూడా ఏపీ తెలంగాణాలలో విపక్షం మీద గట్టిగానే ఉక్కు పాదం మోపుతున్నవే కావడం విశేషం. ఏపీలో విశేష అనుభవం కలిగిన చంద్రబాబు నాలుగవ సారి సీఎం గా ఉంటే తెలంగాణలో రేవంత్ రెడ్డి తొలిసారి సీఎం అయినా డైనమిక్ గా ముందుకు సాగుతున్నారు.



**ఎక్కడికక్కడ కంట్రోల్ :**
ఏపీలో చంద్రబాబు వర్సెస్ జగన్ రాజకీయం చూస్తే వైసీపీని పూర్తిగా కట్టడి చేయాలన్న వైఖరితో టీడీపీ అధినాయకత్వం ఉంది. ఆ దిశగానే గ్రౌండ్ లెవెల్ నుంచి టాప్ లెవెల్ వరకూ వ్యూహ రచన సాగుతోంది. ఏ రోజుకి ఆ రోజు కొత్త వ్యూహాలతో ఎత్తులతో టీడీపీ వైసీపీని చిత్తు చేసే విధంగా దూకుడు చేస్తూ వస్తోంది. ఒక నేరేషన్ కి జనంలో బిల్డప్ చేయడం ద్వారా వైసీపీ మీద నెగిటివిటీని క్రమబద్ధంగా పెంచే వ్యూహాన్ని టీడీపీ అధినాయకత్వం పక్కాగా అమలు చేస్తోంది. వైసీపీ అయితే రోటీన్ గా ఓల్డ్ ట్రెండ్ పాలిటిక్స్ నే నమ్ముకుంటోంది. దాంతో వ్యూహాల పరంగా టీడీపీది ఏపీలో పై చేయి అవుతోంది అని అంటున్నారు.

**రేవంత్ జోరుగానే :**
ఇక తెలంగాణాలో చూస్తే రేవంత్ రెడ్డి మంచి మాటకారి. అదే సమయంలో వ్యూహకర్త. ఆయన బీఆర్ఎస్ ఒకటి అంటే రెండు అన్నట్లుగా జోరు చేస్తున్నారు. ఎక్కడ ఏ మాత్రం గులాబీ పార్టీ కారు ముందుకు కదలకుండా తన శైలిలో పథక రచన చేస్తూ కట్టడి చేస్తున్నారు. కేసీఆర్ వ్యూహాల పుట్ట అని వాగ్దాటిలో ఆయనకు సరిసాటి లేరని అంతా అనుకున్న తరుణంలో రేవంత్ రెడ్డి వచ్చి అతనిని మించిన ఘనుడిని అన్నట్లుగా తన రాజకీయ విశ్వ రూపానే చూపిస్తూ వస్తున్నారు. దాంతో బీఆర్ ఎస్ కారు కూడా అక్కడ నెమ్మదిగానే కదులుతున్న నేపథ్యం ఉంది.

**ఇదే లాస్ట్ చాన్స్ :**
ఇక ఏపీలో చూస్తే చంద్రబాబు లోకేష్ తరచూ ఒకే మాట అంటూ వస్తున్నారు. వైసీపీకి ఒక్కటే చాన్స్ ఇచ్చారని అయిదేళ్ళ పాటు అరాచక పాలన చేసి జన విశ్వాసం కోల్పోయారని మరోసారి ఆ పార్టీకి అధికారం దక్కడం కల్ల అని కూడా క్లారిటీగా చెప్పేస్తున్నారు. వైసీపీకి 2024 ఎన్నికలే చివరి ఎన్నికలు అని మంత్రులు గొట్టిపాటి రవి కుమార్ లాంటి వారు సైతం చెబుతున్నారు. ఈ విధంగా వైసీపీ మీద సైకలాజికల్ గేం కి టీడీపీ తెర తీస్తోంది. అదే సమయంలో తెలంగాణాలోనూ బీఆర్ఎస్ కి 2023తోనే అధికారం పోయిందని ప్రతిపక్షమే శాశ్వతమని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.

**ఒకే విధమైన జోస్యం :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయితే 2034 లో కూడా కాంగ్రెస్ గెలుస్తుందని చెబుతున్నారు. అంటే మరో రెండు ఎన్నికల్లో అన్న మాట. అంటే బీఆర్ఎస్ ఆశలు వదిలేసుకోవాలనే చెబుతున్నట్లుగా ఈ తీరు ఉంది. తాజాగా పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కూడా ఇదే మాట అన్నారు. బీఆర్ ఎస్ కి పవర్ దక్కడం అన్నది జరగదని కుండ బద్ధలు కొట్టేశారు. ఇవన్నీ చూసినపుడు వైసీపీకి బీఆర్ఎస్ కి ఒకే విధమైన జోస్యాన్ని చెబుతున్నారు. మరి నిజంగా అలాగే జరుగుతుందా వైసీపీ కానీ బీఆర్ఎస్ కానీ అధికరంలోకి రాలేవా క్యాడర్ వీటిని ఏ విధంగా తీసుకుంటారు, వారు డీమోరలైజ్ అయితే పార్టీలకు ఇబ్బంది కదా అన్న చర్చ అయితే వస్తోంది. చూడాలి మరి అటు కారు ఇటు ఫ్యాన్ రెండూ స్పీడ్ పెంచాలంటే చేయాల్సిన కసరత్తు చాలానే ఉంది అని అంటున్నారు.

# ముగ్గురు సీఎంలు తాకలేని మసీదు.. ఇప్పుడు సువేందు టార్గెట్టా?

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో మరోసారి మతం, భద్రత, ఓటు బ్యాంక్ రాజకీయాలు ఒకే వేదికపైకి వచ్చాయి. కోల్‌కతాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం పక్కనే ఉన్న 136 ఏళ్ల "బంక్రా మసీదు" ఇప్పుడు జాతీయ చర్చగా మారింది. దశాబ్దాలుగా ప్రభుత్వాలు తాకడానికి కూడా వెనుకంజ వేసిన ఈ అంశం.. ఇప్పుడు బీజేపీ నాయకుడు సువేందు అధికారి పేరు చుట్టూ తిరుగుతోంది.




**అసలు సమస్య ఏమిటి?**
"గౌరీపసూర్ జామే మస్జిద్"గా అధికారికంగా పిలిచే ఈ మసీదు.. విమానాశ్రయం రెండో రన్‌వేకి కేవలం 165 మీటర్ల దూరంలో ఉంది. కానీ విమానయాన భద్రతా నిబంధనల ప్రకారం కనీసం 240 మీటర్ల క్లియరెన్స్ అవసరం. అంటే సాంకేతికంగా చూస్తే.. ఈ నిర్మాణం 'రిస్క్ జోన్'లో ఉన్నట్టే. ఈ కారణంగా పెద్ద విమానాల ల్యాండింగ్ సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తోంది. టచ్‌డౌన్ పాయింట్‌ను 88 మీటర్లు మార్చినట్లు అధికారులు చెబుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదాల అవకాశాలు పెరిగే ప్రమాదం ఉందన్నది విమానయాన నిపుణుల వాదన.

**కానీ.. ఇంతకాలం ఎందుకు మౌనం?**
ఇదే ఇప్పుడు పెద్ద రాజకీయ ప్రశ్నగా మారింది. సీపీఎం హయాంలో జ్యోతి బసు, బుద్ధదేవ్ భట్టాచార్జీ వంటి ముఖ్యమంత్రులు ఈ అంశాన్ని ఫైళ్లకే పరిమితం చేశారని విమర్శలు ఉన్నాయి. మమతా బెనర్జీ ప్రభుత్వమూ ఇదే దారిలో నడిచిందని బీజేపీ ఆరోపిస్తోంది. కారణం ఒక్కటే అంటున్నారు విశ్లేషకులు "ఓటు బ్యాంక్ రాజకీయాలు". మసీదు తరలింపు అంశం మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉండటంతో.. ఏ ప్రభుత్వం కూడా సాహసం చేయలేదన్న అభిప్రాయం ఉంది. విమాన భద్రత కంటే రాజకీయ నష్టం పెద్దదిగా కనిపించిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.


**ఇప్పుడు సువేందు ఎందుకు చర్చలోకి వచ్చారు?**
బెంగాల్‌లో బీజేపీ బలపడుతున్న నేపథ్యంలో.. ఈ అంశాన్ని "భద్రతా సమస్య"గా ప్రాజెక్ట్ చేయాలని కమలం పార్టీ చూస్తోందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. సువేందు అధికారి తరచూ "అక్రమ ఆక్రమణలు", "రాష్ట్ర భద్రత", "ప్రభుత్వాల తటస్థ వైఖరి" వంటి అంశాలపై మమతా ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నారు. దీంతో బంక్రా మసీదు వ్యవహారం కూడా రాజకీయంగా మరింత హీట్ తెచ్చుకుంది. అయితే బీజేపీ అనుకూల వర్గాలు దీన్ని "ప్రయాణికుల భద్రత"గా చూపిస్తుంటే.. టీఎంసీ శ్రేణులు మాత్రం "మత రాజకీయాల కోసం అంశాన్ని రగిలిస్తున్నారు" అని ఎదురుదాడి చేస్తున్నాయి.

**మసీదులో పరిస్థితి ఎలా ఉంది?**
ప్రస్తుతం రోజుకు 10 నుంచి 25 మంది వరకు మాత్రమే అక్కడ నమాజ్ చేస్తున్నట్లు సమాచారం. శుక్రవారాల్లో ఈ సంఖ్య 80 వరకూ చేరుతోంది. ప్రార్థనలకు వచ్చే వారిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఐడీ చెక్ చేసి మాత్రమే లోపలికి అనుమతిస్తున్నారు. అంటే భద్రతా పరిమితుల్లోనే ప్రార్థనలు జరుగుతున్నాయి. ఇక ఇటీవల ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు మసీదు కమిటీతో సమావేశమై తరలింపు అంశంపై చర్చలు జరిపారు. బక్రీద్ పూర్తయ్యే వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకూడదని అధికారులు నిర్ణయించారు. ఈద్ తర్వాత అసలు నిర్ణయం వచ్చే అవకాశముంది.

ఇది కేవలం మసీదు సమస్యేనా? అంటే కాదు ఇది మూడు కోణాల కథ. విమాన భద్రత, మత సెంటిమెంట్
రాజకీయ లాభనష్టాలు ఉంటాయి. ఈ మూడు ఒకేసారి కలిసినప్పుడు.. ఏ ప్రభుత్వం అయినా అడుగు వెనక్కే వేస్తుంది. అందుకే ముగ్గురు సీఎంలు చేయలేని పని ఇప్పుడు సువేందు అధికారి చేయగలరా? అన్న ప్రశ్న ఆసక్తికరంగా మారింది. ఒకవేళ మసీదు తరలింపు జరిగితే.. అది "భద్రతా విజయమా?" లేక "రాజకీయ సంకేతమా?" అన్న చర్చ దేశవ్యాప్తంగా మళ్లీ మొదలయ్యే అవకాశం ఉంది.

# జెన్ జీ ప్రభువులు గర్జిస్తున్నారు !

ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ఇది అక్షరాలా నిజం కూడా. తమ కోసం తమ తరఫున తమ గురించి పాటు పడుతూ సేవ చేసే వారిని ఎన్నుకోవడమే ప్రజాస్వామ్యంలో జరిగే ఎన్నికలు. వారిని ప్రజా సేవకులు అంటారు. అంటే ప్రజలు అంతిమ ప్రభువులు అయినపుడు వారు ఓట్లేసి గెలిపించిన వారు ప్రజా సేవకులు అవుతారు. ఇది ప్రజాస్వామిక ముఖ్య సూత్రం. మౌలికమైన విషయం. అయితే దీనిని కాలానుగతంగా అంతా మరచిపోయారు. ప్రజలే బానిసలుగా మారుతున్న వైనం వర్తమానంలో కనిపిస్తోంది. ప్రజల సొమ్ముని తమ సొంత సొమ్ము ఇస్తున్నట్లుగా చెప్పుకుంటూ పథకాల పేరుతో ఆర్భాటం చేసే నయా ప్రభువులు అడుగడుగునా కనిపిస్తున్నారు. ప్రజలే ఈ ప్రభువుల కరుణా కటాక్ష వీక్షణాల కోసం పడి గాపులు పడుతున్న సన్నివేశాలే ఎటు చూసినా కనిపిస్తున్నాయి.



**భోగాలు అన్నీ వారికి :**
ప్రజా సేవకులకు భోగాలు అన్నీ దక్కుతున్నాయి. కేవలం అయిదేళ్ళు పాలిస్తే చాలు జీవిత కాలం పెన్షన్ లభిస్తోంది. అంతే కాదు రైలు బస్సు విమానం ఇలా రవాణా సదుపాయాలు టెలిఫోన్ గ్యాస్ వంటి వాటిలో రాయితీలు ఎన్నో ఎన్నెన్నో దక్కుతున్నాయి ఈ అయిదేళ్ళూ తక్కువ కాదు, అధికారంలో ఉంటే బంగ్లాలు ఇస్తున్నారు, ఇక ఎక్కడ నుంచి ఎక్కడికి వెళ్ళినా అన్నీ ఉచితాలే. దాంతో పాత తరం సంగతి ఏమో కానీ జెన్ జీ తరం మాత్రం దీనిని చూసి సహించడం లేదు. ఏమిటీ వివక్ష అంటోంది. ప్రజా సేవకు వచ్చిన వారికి ఇన్నేసి సదుపాయాలు ఎందుకు అని ప్రశ్నిస్తోంది.

**సీజేపీ మానిఫేస్టో :**
బొద్దింక పార్టీ మేనిఫేస్టోని చూస్తే షాక్ కి గురి అవుతారు. ఇవే అక్కడ కనిపిస్తున్న విషయాలు. ప్రజా సేవకులకు ఎందుకు వైభోగాలు అని ప్రశ్నిస్తోంది జెన్ జీ తరం. వారికి బంగ్లాలు వద్దు, అందరి మాదిరిగానే నివాసాలు ఉండాలంటోంది. రాయితీల ఊసు అసలు వద్దు అంటోంది. భారీ ఎత్తున జీతాలు భత్యాలు ఆనక పెన్షన్లు ఇవన్నీ ఇవ్వడం ఏంటి అని మండిపడుతోంది. ఇలా వ్యవస్థలో దశాబ్దాలుగా ప్రజా సేవకులు అందుకుంటున్న అనేక రకాలైన సదుపాయాల మీద జెన్ జీ బిగ్ సౌండ్ చేస్తోంది. ఇవన్నీ పోవాలని కూడా గట్టిగా డిమాండ్ చేస్తోంది.

**జరిగే పనేనా :**
ఈ రోజున ప్రజాస్వామ్యంలో చూస్తే ఇవన్నీ సర్వ సాధారణం అని సాదర జనం అంతా సర్దుకుని పోతున్నారు. సగటు జీవి తన ప్రారబ్దంగా పేదరికం వచ్చిందని అనుకుంటున్నాడు తప్ప సేవకులను ప్రశ్నించడం ఏనాడో మరచిపోయాడు. ఇలా కాలాలు గతించిపోతున్నాయి కానీ ఎవరూ ఏమిటీ తీరు ని నిలదీయడం లేదు. కానీ జెన్ జీ తరం పెద్ద నోరు చేస్తోంది. అసలైన ప్రజాస్వామిక మౌలిక సూత్రాలను వల్లె వేస్తోంది. నిజమైన ప్రభువులు ప్రజలు కదా అని అంతా మరచిన సత్యాన్ని గుర్తు చేస్తోంది. ప్రభువులకు పాట్లూ సేవకులకు వైభోగాలు ఏమిటి అని కూడా ప్రశ్నిస్తోంది. సీజేపీ మేనిఫేస్టో ఇదీ అని సోషల్ మీడియాలో పెడితే నూటికి నూరు శాతం జెన్ జీ తరం సేవకులూ మనలాంటి వారే వారికి ఏ సౌకర్యాలూ వద్దు అని గట్టిగా నినదిస్తోంది అంటే మార్పు ఎక్కడో మొదలైపోయినట్లే అంటున్నారు. తరాలు మారుతున్నాయి. ఇపుడు ఎవరికీ మింగుడు పడని జెన్ జీ తరం వస్తోంది. దాంతో అంతా ఆలోచించాల్సిన సమయం వచ్చేసింది అని అంటున్నారు.

# వైసీపీలో సర్వేల కలవరం- సీటు విషయమేంటి ?



వైసీపీకి 2024 ఎన్నికలు అనేక విధాలుగా దెబ్బ తీసిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికలు ఇచ్చిన షాకులు చెప్పిన గుణ పాఠాలు చాలానే ఉన్నాయి. వైసీపీకి చెందిన సిట్టింగులను అలా మార్చుకుంటూ పోయారు. మంత్రుల నుంచి ఎమ్మెల్యేల నుంచి సీనియర్ల నుంచి ఎవరినీ వదలేదు. అలా దాదాపుగా వంద దాకా అసెంబ్లీ నియోజకవర్గాలలో సిట్టింగులను భారీగా చేంజ్ చేయడం వల్ల వైసీపీ చివరికి ఇబ్బందుల పాలు అయింది. లాస్ట్ మినిట్ లో కొత్త చోట్లకు వెళ్ళడం వల్ల సరిగ్గా పెర్ఫార్మ్ చేయలేకపోయారు. దాంతో దారుణంగా రిజల్ట్స్ వచ్చాయి. ఇక ఈసారి ఎక్కడి వారిని అక్కడే ఉంచుతూ ముందుగానే టికెట్లు ఇచ్చి ప్రోత్సహిస్తారు అని ఒక వైపు ప్రచారం సాగుతోంది. అయితే మరో వైపు చూస్తే ప్రతీ అసెంబ్లీ సీటుకు ముగ్గురేసి మంది నేతల పేర్లు పరిశీలించాలని పార్టీ ఆలోచిస్తోంది అన్న వార్తలు అయితే పార్టీలో కలవరం రేపుతున్నాయని అంటున్నారు.

**రెండేళ్ళ బట్టి అలా :**
ఇదిలా ఉంటే వైసీపీకి ఇంచార్జిలను నియమించారు. వీరంతా రెండేళ్ళ బట్టి పనిచేస్తున్నారు. మరో మూడేళ్ళు కష్టపడితే తామే అభ్యర్ధులుగా పోటీకి దిగవచ్చు అన్న ఆలోచనలు వారికి ఉన్నాయి. కానీ ఇపుడు ప్రతీ నియోజకవర్గంలో ఆప్షన్లు పెట్టుకుంటూ పోతే చివరికి ఎవరికి టికెట్లు దక్కుతాయన్నది సందేహంగా ఉంది అని అంటున్నారు. ఇదిలా ఉంటే వైసీపీలో కీలక నేత మంగళగిరి నుంచి రెండు సార్లు గెలిచి వచ్చిన ఆళ్ల రామక్రిష్ణారెడ్డికి ఈసారి టికెట్ దక్కుతుందా అన్న చర్చ కూడా సాగుతోంది. అక్కడ మంత్రి నారా లోకేష్ ఉన్నారు. ఆయన మీద గట్టి అభ్యర్ధిని ఎంపిక చేయాలని వైసీపీ అధినాయకత్వం చూస్తోంది అని వార్తలు ప్రచారంలో ఉన్నాయి. దాంతో ఆళ్ళను కాకుండా వేరే వారిని పోటీకి దించుతారు అని అంటున్నారు. మరి ఆళ్ళ లాంటి వారికే సీటు గ్యారంటీ లేదా అన్న చర్చ కూడా పార్టీలో సాగుతోంది.

**ముందుగా ప్రకటిస్తేనే :**
వైసీపీ విపక్షంలో ఉంది. దాంతో పార్టీని జనంలోకి తీసుకుని వెళ్ళాల్సిన అవసరం కూడా ఉంది. తమకు ఉన్న ఆర్ధిక వనరులను ఇంచార్జులుగా ఉన్న వారి ఖర్చు చేయాల్సి ఉంటుంది. వారికి టికెట్ భరోసా కనుక కల్పించకపోతే వారు ఉత్సాహంగా పనిచేయరని అంటున్నారు. ఇక ప్రతిపక్షం పార్టీకి అడ్వాంటేజ్ కూడా ఉందని ముందుగా అభ్యర్ధులను ప్రకటించి రంగంలోకి దించితే వారు మరింతగా ప్రజలకు చేరువ అవుతారని అంటున్నారు. ఆ విధంగా బలమైన అభ్యర్ధులు అనుకున్న వారిని అలాగే కొనసాగించాలని అంటున్నారు. అంతే తప్ప ఆప్షన్లు పెట్టుకుని ముగ్గురు నలుగురుని అని చూసి చివరి వరకూ ఆలోచించి ఎవరో ఒకరిని ప్రకటించాలని చూస్తే అప్పటి దాకా పార్టీ కార్యక్రమాలు అనుకున్నంత ఊపుగా సాగవని చివరి నిముషంలో అభ్యర్ధులు అయిన వారు సర్దుకునే సమయం లేక ఆశించిన ఫలితాలు కూడా రావని అంటున్నారు. మరి అధినాయకత్వం అభ్యర్ధుల విషయంలో సర్వేలు చేయిస్తోంది అన్న వార్తలు ఏ మేరకు వాస్తవం అన్నది ఒకటి అయితే అవే నిజం అయితే మాత్రం ఇబ్బంది అని పార్టీలో చర్చ సాగుతోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# పవన్ ఆలోచన సక్సెస్ అయితే.. 50 వేల మందికి ఉద్యోగం!



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆలోచనలు భిన్నంగా ఉంటాయి. పైకి ఆయన ఏమీ ప్రకటించరు. కానీ, చేసి చూపిస్తారు. తను చేసే పనికి పెద్దగా ప్రచారం కూడా కోరుకోరు. కానీ, ఫలితం కావాలని ఆశిస్తారు.ఇలా.. రాష్ట్రంలో ఆయన ఉప ముఖ్యమంత్రి అయ్యాక.. అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఫలితాలను కూడా రాబట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నుంచి వీధి దీపాల వరకు ప్రస్తుతం వెలుగు చిమ్ముతున్నాయి. ఇక, గిరిజన ప్రాంతాల్లో ఒకప్పుడు అంధకారంలో మగ్గిన కుటుంబాలకు ఇంటింటికీ కరెంటు ఇచ్చే పరిస్థితి ఏర్పడింది. అటవీ ఉత్పత్తులకు మార్కెటింగ్ నుంచి ఎర్రచందనానికి భద్రత వరకు.. అనేక విధాలుగా పవన్ కల్యాణ్ తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. తాజాగా ఆయన ఆలోచన మరింత విస్తరించింది. ఇది కనుక సక్సెస్ అయితే.. దాదాపు 50వేల మంది యువతకు.. ముఖ్యంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు లభిస్తాయి. దీనికి ఆమోదం పొందడం కూడా సులువేనని అధికా రులు చెబుతున్నారు. తద్వారా.. రాష్ట్రంలో ఒక జనరేషన్‌కు పెద్ద ఎత్తున ఉద్యోగం లభించడం.. సంచలనంగా మారనుందని అంటున్నారు.

**ఏంటా ఆలోచన..**
ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలోని, ప్రభుత్వ పర్యవేక్షణలోని ఆలయాలు వందలాది ఉన్నాయి. ఇవి కాకుండా ప్రైవేటు ఆలయాలు కూడా ఉన్నాయి. ఆయా ఆలయాలకు భారీ సంఖ్యలో భక్తులు పెరుగుతున్నారు. ఒకప్పుడు పర్వదినాల సమయంంలోనే ఎక్కువ మంది భక్తులు వచ్చేవారు. కానీ, ఇప్పుడు సందర్భంతో పనిలేకుండా భక్తులు పోటెత్తుతున్నారు. ఈ క్రమంలో వారికి భద్రత కల్పించడం.. సర్కారుకు ఇబ్బందికరంగా మారుతోంది. ఎందుకంటే.. భద్రతకు.. ఇటు సొసైటీలో అయినా.. అటు ఆలయాల వద్దైనా.. సివిల్ పోలీసులనే నియమించాల్సి ఉంటుంది.కానీ రాష్ట్రంలో సాధారణ విధులకే సివిల్ పోలీసుల సంఖ్య సరిపోయేలా కనిపించడం లేదు. దీంతో కేసులు పెండింగులో పడుతు న్నాయి. ఈ నేపథ్యంలో ఆలయాలకు ప్రత్యేకంగా భద్రతా సిబ్బందిని నియమించాలని.. అది కూడా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉండాలన్నది పవన్ కల్యాణ్ ఆలోచన.దీనికి సంబంధించి ఆయన పెద్ద ప్రణాళికపైనే కసరత్తు చేశారు. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి కొత్త ప్రదేశాలు చూసేందుకు రాష్ట్రానికి వచ్చే వారికి పూర్తి భద్రత కల్పించేందుకు 'పర్యాటక పోలీసు' విధానంపై ఆయన కసరత్తు చేశారు.అయితే.. దీనికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని మంత్రి వర్గం ఓకే చెప్పాల్సి ఉంటుంది. అదేవిధంగా నియమనిబంధనలు కూడా రూపొందించాలి. ఇది కనుక పూర్తయితే.. రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల మంది పర్యాటక పోలీసులు అందుబాటులోకి వస్తారు. తద్వారా.. యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి. అలానే పర్యాటక ప్రాంతాల్లో భద్రతతోపాటు.. ఆలయాలకు కూడాభద్రత మరింత, పారదర్శకత లభిస్తాయని పవన్ ఆలోచనగా ఉంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# వైరల్ టాక్: ఏటా భర్త ‘3 కేజీ’ల కానుక ... నీ భార్య ‘బంగారం’ కాను!



పెరిగిన రేట్ల కారణంగా తులం బంగారం కొనాలంటేనే మధ్యతరగతి జీవులు గిలగిలలాడుతున్నారు. బడ్జెట్ లెక్కలతో నానా రకాలుగా సతమతమవుతున్నారు. అయితే ఆయన మాత్రం అలా కాదు.. భార్యకు ఏడాదికొకసారి 3 కేజీల బంగారం కొని కానుకిచ్చేస్తుంటాడట.. వినడానికి విడ్డూరంగా ఉన్నా కానీ ఇది నిజం. పాపులర్ ఓటీటీ- నెట్‌ఫ్లిక్స్‌లో ఇటీవల విడుదలైన -దేశి బ్లింగ్- అనే రియాలిటీ సిరీస్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. దుబాయ్‌లో నివసిస్తున్న సంపన్న భారతీయ ప్రవాసుల విలాసవంతమైన జీవనశైలి చుట్టూ ఈ సిరీస్ ఆసక్తికర సంగతుల్ని రివీల్ చేస్తోంది. ఈ షోలో పాల్గొన్న అనెక్స్ హోల్డింగ్స్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ సతీష్ సన్‌పాల్ ..ఆయన భార్య తాబిందా సన్‌పాల్ లకు సంబంధించిన విస్తుపోయే లగ్జరీ లైఫ్ విశేషాలు, వారి సంపద గురించిన విషయాలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ షోలో తాబిందా సన్‌పాల్ తన వద్ద ఉన్న బంగారు ఆభరణాల గురించి మాట్లాడుతూ అందరినీ ఆశ్చర్యపరిచారు. తన వద్ద ఇప్పటికే దాదాపు 40 కేజీల బంగారం ఉందని.. ప్రతి ఏటా ధనత్రయోదశి పండుగ సందర్భంగా భర్త సతీష్ తనకు 3 కేజీల బంగారాన్ని కానుకగా ఇస్తారని వెల్లడించారు. అంతేకాకుండా..వారి వివాహ పదో వార్షికోత్సవం సందర్భంగా తన భార్యను తులాభారం(తక్కెడ)లో బంగారంతో తూచబోతున్నట్లు సతీష్ గర్వంగా ప్రకటించారు. ఈ సంభాషణలు విన్న తోటి సెలబ్రిటీలు, నెటిజన్లు వారి సంపద స్థాయిని చూసి నోరెళ్లబెడుతున్నారు.

వీరి విలాసాలు కేవలం బంగారానికే పరిమితం కాలేదు.. ఈ జంట కుమార్తె బెల్లా పుట్టకముందే తన కోసం ప్రత్యేకంగా బంగారంతో స్పూన్లు, ప్లేట్లు, గ్లాసులను తయారు చేయించారట. దుబాయ్‌లోనే అత్యంత ధనికురాలైన చిన్నారిగా తమ కిడ్ ని అభివర్ణించిన తాబిందా... పాప మొదటి పుట్టినరోజు వేడుకను ఒక ప్రిన్సెస్ బర్త్ డే తరహాలో గ్రాండ్ గా నిర్వహించామని.. ఆ బర్త్‌డే గిఫ్ట్‌గా సతీష్ ఒక కస్టమైజ్డ్ పింక్ కలర్ -రోల్స్ రాయిస్- కారును ఆర్డర్ చేశారని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ నుండి సాధారణ వ్యక్తిగా దుబాయ్ వచ్చి నేడు బిలియనీర్‌గా ఎదిగిన సతీష్ --మా వద్ద డబ్బు ఉంది.. అది మాట్లాడుతుంది-- అని వ్యాఖ్యానించారు.అయితే ఈ ట్రైబ్‌లో సంపద గురించి ఓపెన్ గా చెప్పేస్తుంటే..నెటిజనుల్లో మిశ్రమ స్పందనలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది వీరి లగ్జరీ లైఫ్‌స్టైల్‌ను చూసి ఆశ్చర్యపోతుంటే... మరికొందరు మాత్రం తమలోని ధనదాహం గురించి ఇంత బహిరంగంగా ప్రదర్శించడం భారతీయ సంస్కృతి కాదంటూ విమర్శిస్తున్నారు. ఈ షోలో పాల్గొన్న నటుడు కరణ్ కుంద్రా సైతం స్పందిస్తూ... సాధారణంగా భారత్‌లో ఎవరైనా ఇంత ఓపెన్‌గా డబ్బు, బంగారం గురించి మాట్లాడితే ఆదాయపు పన్ను శాఖ దాడులు జరుగుతాయని... కానీ దుబాయ్ ఎలైట్ క్లబ్‌లో సదరు జంట పవర్ - ఇన్ఫ్లుయెన్స్ వేరే స్థాయిలో ఉన్నాయని అభిప్రాయపడ్డారు.

# ఆహా.. ఏం ప్లానింగ్ బ్రో.. అమెరికా ఇమ్మిగ్రేషన్ లూప్‌హోల్స్‌తో ఆడుకుంటే తాతలు దిగొస్తారు జాగ్రత్త




అమెరికా.. అదొక కలల ప్రపంచం.. చేతిలో ఎఫ్-1 వీసా పడగానే బ్యాగు సర్దుకుని ఫ్లైట్ ఎక్కేసే వేలాది మంది భారతీయ విద్యార్థుల అంతిమ లక్ష్యం ఏంటి? ఎలాగోలా చదువు పూర్తి చేయడం.. ఆ పైన గ్రీన్ కార్డు కొట్టేసి సెటిల్ అయిపోవడం. కానీ, ఈ మధ్య కాలంలో మనోళ్లు చేసే కొన్ని ‘చిన్న చిన్న’ స్మార్ట్ పనులు, భవిష్యత్తులో గ్రీన్ కార్డులకి పెద్ద పెద్ద ‘స్పీడ్ బ్రేకర్లు’గా మారుతున్నాయి. తాజాగా ఓ ఘనుడి ఉదంతం చూస్తే అమెరికా ఇమ్మిగ్రేషన్ లూప్‌హోల్స్‌తో ఆడుకుంటే తాతలు దిగొస్తారని అర్థమవుతోంది..

పాపం మనోడు 2015లోనే ల్యాండ్ అయ్యాడు. బ్యాచలర్స్ అయిపోయింది.. మాస్టర్స్ కూడా చేసేశాడు. మాస్టర్స్ చదువుతుండగా కోర్సులో భాగంగా వచ్చే సీపీటీ (కల్చరల్ ప్రాక్టికల్ ట్రైనింగ్) అనుమతితో ఒక స్టార్టప్ కంపెనీలో చేరాడు. ఇక్కడి వరకు అంతా సవ్యమే. కానీ అసలు ట్విస్ట్ ఇక్కడే ఉంది!

తన సీపీటీ అనుమతి గడువు ఎప్పుడో ముగిసిపోయింది. కానీ మనోడు మాత్రం ‘సౌండ్ లేకుండా’ ఉద్యోగం కానిచ్చేశాడు. అక్షరాలా రెండేళ్ల పాటు ‘అనధికారికంగా’ అంటే ఇమ్మిగ్రేషన్ భాషలో చెప్పాలంటే.. దొంగచాటుగా పని చేసేశాడు. “అయ్యో.. నా సీపీటీ అయిపోయింది కదా, కంపెనీ వాళ్లు అడగలేదేం? యూనివర్సిటీ వాళ్లు నోటీస్ పంపలేదేం?” అని మనోడు కూడా అడగలేదు. “వాళ్లు అడగలేదు.. నేను చెప్పలేదు.. జీతం పడుతోంది.. ఇంకేం?” అన్నట్టు సాగిపోయింది వ్యవహారం. దీన్నే ఇంగ్లీషులో ‘ఇగ్నోరెన్స్ ఈజ్ బ్లిస్’ అంటారు కాబోలు!

**లక్ ఎప్పుడూ ఒకేలా ఉండదు బ్రో!**

అయితే ఈ ఘోర తప్పిదం జరిగాక కూడా మనోడికి గ్రహాలు అనుకూలించాయో ఏమో.. తర్వాత ఓపీటీ వచ్చింది. ఆ పైన స్టెమ్ ఓపీటీ కూడా మంజూరయ్యాయి. అంటే అమెరికా ప్రభుత్వం పాత తప్పును గమనించకుండానే తదుపరి పర్మిషన్లు ఇచ్చుకుంటూ పోయింది. దాంతో మనోడు, “అబ్బా.. గండం గడిచింది, ఇమ్మిగ్రేషన్ వాళ్లు నాకంటే వీక్ ఉన్నారబ్బా!” అని ఫిక్స్ అయిపోయి ఉంటాడు.

ప్రస్తుతం మన హీరో, ఒక అమెరికా పౌరురాలిని పెళ్లాడి, ఆమె ద్వారా మ్యారేజ్ బేస్డ్ గ్రీన్ కార్డ్ (అడ్జస్ట్‌మెంట్ ఆఫ్ స్టేటస్) కోసం దరఖాస్తు చేసుకోవడానికి రెడీ అవుతున్నాడు. ఇక్కడే పాత ‘సీపీటీ దొంగతనం’ గుర్తొచ్చి ఇప్పుడు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.ఇమ్మిగ్రేషన్ ఫోరమ్స్‌లో ఇప్పుడిదే హాట్ టాపిక్. అక్కడ నిపుణులు ఇచ్చే సలహాలు ఎలా ఉన్నాయంటే “లైట్ తీస్కో బ్రో.. అమెరికా పౌరుడి జీవిత భాగస్వామివి కాబట్టి, ఇలాంటి ‘అన్ ఆథరైజ్డ్ ఎంప్లాయిమెంట్ ‘ తప్పులను యూఎస్.సీఐఎస్ క్షమించేస్తుందిలే!” అని సర్దిచెబుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో యూఎస్.సీఐఎస్ ప్రతి పేపర్‌ను మైక్రోస్కోప్ పెట్టి చూస్తోంది. నువ్వు రెండేళ్ల పాటు పన్నులు కట్టావా? డాలర్లు ఎలా వచ్చాయి? అని లాగితే డొంకంతా కదులుతుంది” అని హెచ్చరిస్తున్నారు.అమెరికాలో ఉన్న విద్యార్థులకు ఇమ్మిగ్రేషన్ నిపుణులు ఇచ్చే ఉచిత సలహా ఏంటంటే “అమెరికా చట్టాలతో ఆటలొద్దు!” అని.. సీపీటీ, ఓపీటీ, స్టెమ్ ఓపీటల గడువులు, యూనివర్సిటీ రికార్డులను క్షుణ్ణంగా చూసుకోవడం మన బాధ్యత. “యూనివర్సిటీ వాడు గుర్తు చేయలేదు కంపెనీ హెచ్ఆర్ నిద్రపోతోంది” అని మనం కూడా ముసుగేసి పడుకుంటే.. రేపు పొద్దున గ్రీన్ కార్డు ఇంటర్వ్యూలో యూఎస్.సీఐఎస్ ఆఫీసర్ మనకు ఇండియాకు రిటర్న్ టికెట్ ఇచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి, రూల్స్ విషయంలో కాస్త జాగ్రత్తగా ఉండండి బాస్.. లేదంటే అమెరికా కల కాస్తా.. ‘గ్రీన్ కార్డ్ టెన్షన్’ గా మారిపోతుంది.

# కోట్ల ఆస్తి కాదు అదే ముఖ్యం.. అమ్మాయిల కొత్త కోరికలు!





లక్షల్లో జీతం, కోట్లలో ఆస్తి, విదేశాల్లో స్థిరపడటం... ఒకప్పుడు పెళ్లి సంబంధం కుదరాలంటే ఇవే మెయిన్ క్వాలిఫికేషన్స్. కానీ, ఇప్పుడు ట్రెండ్ రివర్స్ అయింది! ‘రూపం కంటే గుణం ముఖ్యం’ అనే సామెతను పక్కన పెట్టేసి.. కోట్ల జీతం కంటే, తలపై జుట్టే ముఖ్యమని యువత తెగేసి చెబుతోంది. పెళ్లిళ్లలో వైరల్ అవుతున్న ఈ క్రేజీ ట్రెండ్స్, యువత మైండ్‌సెట్ మార్పు గురించి మనము తెలుసుకుందాం..

**జీతం కాదు... లుక్సే మేటర్:**

ఈ రోజుల్లో పెళ్లి సంబంధాల మార్కెట్ పూర్తిగా మారిపోయింది. అబ్బాయికి ఎంత పెద్ద ఉద్యోగం ఉన్నా, బ్యాంక్ బ్యాలెన్స్ కోట్లలో ఉన్నా సరే... చూడటానికి స్మార్ట్‌గా లేకపోతే అమ్మాయిలు రిజెక్ట్ చేస్తున్నారు. ముఖ్యంగా బట్టతల ఉన్న అబ్బాయిలను పెళ్లి చేసుకోవడానికి చాలా మంది ఆసక్తి చూపించడం లేదని మ్యాచ్‌మేకర్లు చెబుతున్నారు.

**యువతకు పెళ్లంటే ఒక యుద్ధం:**

ఒకప్పుడు చదువు, ఉద్యోగం వస్తే పెళ్లి అయిపోతుందనే ధీమా ఉండేది. కానీ ఇప్పుడు పెళ్లి చేసుకోవడం ఒక పెద్ద యుద్ధంలా మారింది. ఇక సరైన సంబంధం దొరకడానికే ఏళ్లు పడుతోంది. “పెళ్లి అవుతుందా? లేదా?” అనే టెన్షన్, ఆలోచనలతోనే యువతకు సగం వయసు అయిపోతోందని కొన్ని సర్వేలు చెబుతున్నాయి.

**అబ్బాయిల్లో పెరిగిన అభద్రతాభావం:**

జీవితంలో ఎంతో కష్టపడి, మంచి పొజిషన్‌కు రీచ్ అయినా... కేవలం లుక్స్ బాలేవనే కారణంతో రిజెక్షన్స్ ఎదురవుతుండటంతో అబ్బాయిల్లో అభద్రతాభావం పెరిగిపోతోంది. ఇక కెరీర్ పక్కన పెట్టి మరీ హెయిర్ ప్లాంటేషన్లు, బ్యూటీ ట్రీట్‌మెంట్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తోంది.

**అమ్మాయిల ఆలోచనలు మారాయి:**

ఇక ఇప్పుడు అమ్మాయిలు కూడా చదువుల్లో, ఉద్యోగాల్లో అబ్బాయిలతో సమానంగా సంపాదిస్తున్నారు. వాళ్లకు అబ్బాయి సంపాదన కంటే, తమ పక్కన ఉండే పార్ట్‌నర్ చూడటానికి పర్‌ఫెక్ట్‌గా, స్టైలిష్‌గా ఉండాలనే కోరిక ఎక్కువగా ఉంటోంది. ఇక అందుకే ఫైనాన్షియల్ స్టేటస్ కంటే బాహ్యరూపానికే ఓటేస్తున్నారు.

డబ్బు, హోదా కంటే అందానికే పెద్దపీట వేసే ఈ కొత్త ట్రెండ్ సమాజంలో సరికొత్త చర్చకు దారితీస్తోంది. బాహ్య సౌందర్యం తాత్కాలికమే అయినా, ప్రస్తుత జనరేషన్ మాత్రం దాన్నే ప్రామాణికంగా తీసుకుంటోంది. మరి ఈ లుక్స్ ముఖ్యం అనుకునే ట్రెండ్ మున్ముందు ఇంకెన్ని మార్పులు తెస్తుందో చూడాలి.

# త్రిషకు తిరుచ్చి సీటు... విజయ్ షాకింగ్ డెసిషన్ ?





తమిళనాడు కొత్త సీఎం టీవీకే అధినేత విజయ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా సినీ నటి త్రిష చేసిన సందడి అందరికీ గుర్తుండే ఉంటుంది. ఆమె పైనే మొత్తం కెమెరా అంతా ఫోకస్ పెట్టింది. ఆమె విజయ్ ప్రభుత్వంలో మరో పవర్ ఫుల్ సెంటర్ అవుతారు అన్న విశ్లేషణలు కూడా వచ్చాయి. ఇవన్నీ పక్కన పెడితే తమిళనాడు ఎన్నికల ఫలితాలు ఈ నెల 4న వచ్చిన సందర్భంగా త్రిష తిరుపతి నుంచి ప్రసాదం తీసుకుని ఏకంగా విజయ్ ఇంటికే చేరుకోవడమూ అంతా చూశారు. ఇవన్నీ చూసినపుడు విజయ్ ప్రభుత్వంలో త్రిషకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన పాత్ర ఉంటుందని అంతా ఊహిస్తారు. అదే తమిళనాడు మీడియాతో పాటు అంతా రాసాయి.

**రెండవ సీటు ఆమెకే :**

ఇక విజయ్ రెండు ఎమ్మెల్యే సీట్లలో పోటీ చేసి రెండూ గెలిచారు. అయితే తిరుచ్చి సీటుని ఆయన వదులుకున్నారు. ఇపుడు ఈ సీటు త్రిషకే ఇస్తారు అని కూడా మెయిన్ స్ట్రీమ్ మీడియా సోషల్ మీడియా వార్తా కథనాలు అల్లింది. ఇంకేముందు త్రిష ఇలా ఎమ్మెల్యే అవుతుంది అలా విజయ్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి కూఒడా అవుతుందని రాతలు రాసుకొచ్చారు. కానీ ఇపుడు తిరుచ్చి సీటు విషయంలో విజయ్ త్రిష మీద జరుగుతున్న ప్రచారానికి చెక్ పెట్టబోతున్నారు అని అంటున్నారు. ఈ సీటుని ఆయన మాజీ ఐఏఎస్ అధికారి సహాయానికి ఇవ్వబోతున్నారు అని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. నీతికి నిజాయితీకి కట్టుబడిన ఈ మాజీ ఐఏఎస్ అధికారి టీవీకే అభ్యర్థిగా అయితే అన్ని విధాలుగా బాగుంటుంది అని విజయ్ భావిస్తున్నారు అని చెబుతున్నారు. ఒక వేళ ఆయన పోటీకి నిరాకరిస్తే వేరే మాజీ ఐఏఎస్ లకు నిజాయతీకి పెద్ద పీట వేస్తూ ఇవ్వాలని విజయ్ డిసైడ్ అయినట్లుగా చెబుతున్నారు. దీంతో త్రిషకు ఈ సీటూ అంటూ వస్తున్న వార్తలకు కూడా ఈ విధంగా విజయ్ చెక్ పెట్టినట్లే అంటున్నారు.

**తొలిసారి రాజ్యసభ :**

అదేంటో విజయ్ పార్టీ అదృష్టమేమో కానీ ఇలా అధికారంలోకి వస్తూనే అలా రాజ్య సభ ఎన్నికలు వచ్చేశాయి. ఒక సీటు కూడా టీవీకే పరం కాబోతోంది. అన్నా డీఎంకే రెబెల్ నేత సీవీ షణ్ముగం రాజీనామాతో ఖాళీ అయిన ఈ సీటుకు జూన్ 18న ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ సీటు విషయంలోనూ త్రిషకు ముడి పెట్టి వార్తలు అల్లుతున్నారు. అయితే ఇక్కడ కూడా విజయ్ ఆలోచనలు వేరుగా ఉన్నాయని అంటున్నారు. టీవీకేకి తొలిసారిగా దక్కబోతున్న ఈ రాజ్యసభ సీటుని టీవీకేకి చెందిన ఒక అతి ముఖ్యమైన నాయకుడికి ఇవ్వాలని విజయ్ భావిస్తున్నారు అని అంటున్నారు. అంతే కాదు టీవీకేకి వెన్నుదన్నుగా ఉండే వారికే ఈ సీటు అన్నది కూడా ఆయన ఆలోచిస్తున్నారని చెబుతున్నారు.

**త్రిషకు నో చాన్స్ :**

దీంతో త్రిషకు ఎక్కడా చాన్స్ లేనట్లే కనిపిస్తోంది. తమిళనాడులో శాసనమండలి అయితే లేదు. దాంతో ఎవరైనా చట్ట సభలకు వెళ్ళాలీ అంటే ఎమ్మెల్యే అయినా కావాలి లేదా రాజ్యసభకైనా వెళ్లాలి. ఇపుడు ఈ రెండు సీట్లూ ఖాళీలు వచ్చాయి కానీ త్రిష పేరు ఏ దశలోనూ విజయ్ పరిగణనలోకి తీసుకోవడం లేదని అంటున్నారు. దాంతో త్రిష రాజకీయం అంటూ వస్తున్న వార్తలు అన్నీ ఒట్టివే అని టీవీకే అధినేత తేల్చేశారు అంటున్నారు. అంతే కాదు ఒకే ఒక పవర్ సెంటర్ అని ప్రమాణ స్వీకారం సందర్భంగా విజయ్ చెప్పిన మాటలను కూడా గుర్తుంచుకోవాలని అంటున్నారు. సో అదన్న మాట మ్యాటర్.

# ట్రంప్ గురిగా వరుస దాడుల యత్నాలు: భద్రతా లోపమా? అంతర్జాతీయ కుట్ర కోణమా?



అమెరికా అధ్యక్షుడు, ప్రస్తుత రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన నేత డొనాల్డ్ ట్రంప్ లక్ష్యంగా వరుస ఘటనలు చోటుచేసుకుంటుండటం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఒకే ఏడాదిలో మూడుసార్లు ట్రంప్ భద్రతపై ప్రశ్నలు తలెత్తేలా ప్రమాదకర పరిణామాలు ఎదురుకావడం అంతర్జాతీయ రాజకీయ వర్గాలను తీవ్రంగా కలవరపెడుతోంది. ఇవి కేవలం సాధారణ భద్రతా లోపాలేనా..? లేక దీని వెనుక డొనాల్డ్ ట్రంప్‌ను అంతమొందించేందుకు ఏదైనా పెద్ద అంతర్జాతీయ కుట్ర దాగి ఉందా..? అనే అనుమానాలు ఇప్పుడు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

**ఒకే ఏడాదిలో మూడు ఘోర ఘటనలు**

ఈ ఏడాది ఫిబ్రవరిలో ట్రంప్ ఫ్లోరిడాలోని నివాసం సమీపంలో అత్యంత భారీ భద్రతా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఆయుధాలతో సంచరిస్తున్న ఓ గుర్తుతెలియని వ్యక్తి ట్రంప్ నివాసంలోకి చొరబడేందుకు ప్రయత్నించాడు. అయితే అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది అప్రమత్తమై అతడిని అక్కడికక్కడే కాల్చిచంపారు. ఆ సమయంలో ట్రంప్ అక్కడ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. అయినప్పటికీ అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే అధ్యక్షుడి నివాసంలోకి సాయుధుడు ఎలా రాగలిగాడనే అంశం అమెరికా భద్రతా వ్యవస్థలపై తీవ్ర విమర్శలకు కారణమైంది.

ఆ ఘటన మరవకముందే.. ఏప్రిల్ 25న నిర్వహించిన ప్రఖ్యాత ‘వైట్ హౌస్ కరెస్పాండెంట్స్ డిన్నర్’ సందర్భంగా కూడా తీవ్ర అనుమానాస్పద పరిస్థితులు నెలకొన్నాయి. ట్రంప్‌కు ప్రాణ ముప్పు ఉందంటూ ఇంటెలిజెన్స్ నుంచి పక్కా సమాచారం రావడంతో భద్రతా బలగాలు హై అలర్ట్ ప్రకటించాయి. అప్పటి నుంచి ట్రంప్ భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు ప్రకటించారు. కానీ, నెల తిరగకముందే మరోసారి ఆయనపై దాడి యత్నం వెలుగులోకి రావడం అమెరికా రాజకీయ వర్గాలను తీవ్ర షాక్‌కు గురిచేసింది.

**ఇరాన్ బౌంటీ.. అంతర్జాతీయ కుట్ర కోణం?**

ట్రంప్‌పై జరుగుతున్న వరుస దాడుల వెనుక విదేశీ శక్తుల హస్తం ఉండొచ్చని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు బలంగా భావిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం.. ఇటీవల ఇరాన్‌కు అనుకూల వర్గాలు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పై 58 మిలియన్ డాలర్ల (భారీ మొత్తం) బౌంటీ (నగదు బహుమతి) ప్రకటించారనే వార్తలు బయటకు రావడం.

మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య నడుస్తున్న సుదీర్ఘ విభేదాలు, అమెరికా జోక్యం వంటి పరిణామాల నేపథ్యంలో ఈ బెదిరింపులను అమెరికా నిఘా సంస్థలు అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నాయి. ట్రంప్ గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇరాన్‌పై తీసుకున్న కఠిన నిర్ణయాల వల్లే ఇప్పుడు ఆయనను టార్గెట్ చేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.దట్రంప్‌పై దాడి యత్నాలు ఊపందుకోవడం రాజకీయ కుట్ర కోణాన్నీ బలపరుస్తోంది. ఇప్పటికే ట్రంప్‌కు అనుకూల వర్గాలు, రిపబ్లికన్ పార్టీ మద్దతుదారులు ఇది కేవలం యాదృచ్ఛికం కాదని మండిపడుతున్నారు. ఆయనను రాజకీయంగా ఎదుర్కొనలేక, శారీరకంగానే టార్గెట్ చేస్తున్నారని ఆరోపిస్తూ సోషల్ మీడియా వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**దర్యాప్తు రంగంలోకి ఎఫ్.బీ.ఐ**

ప్రస్తుత పరిస్థితుల తీవ్రతను పరిగణనలోకి తీసుకుని అమెరికా సీక్రెట్ సర్వీస్, ఎఫ్‌బీఐ తదితర అగ్రశ్రేణి నిఘా సంస్థలు పూర్తి స్థాయి దర్యాప్తును ప్రారంభించాయి. అంతర్గత భద్రతా వైఫల్యాలతో పాటు విదేశీ శక్తుల ప్రమేయంపై కూడా ఆరా తీస్తున్నాయి. ట్రంప్ భద్రతను ఇకపై మునుపెన్నడూ లేని విధంగా అత్యున్నత స్థాయికి పెంచాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.ఏది ఏమైనప్పటికీ.. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశంగా చెప్పుకునే అమెరికాలో ఒక కీలక నేతపై వరుస దాడులు జరగడం కేవలం ‘భద్రతా వైఫల్యమా’ లేక ‘అంతర్జాతీయ కుట్ర’ ఫలితమా అన్న ప్రశ్న ఇప్పుడు ప్రపంచ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ దర్యాప్తులో ఎలాంటి నిజాలు బయటపడతాయో అని ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

# విదేశాల్లో హారన్ కొడితే తప్పు.. కానీ ఇండియాలో కొట్టకపోతేనే తప్పు..




ప్రపంచంలోని కార్ల మార్కెట్లలో భారతదేశం చాలా విభిన్నం అని ఫోర్డ్ కంపెనీ సీఈఓ జిమ్ ఫార్లీ అన్నారు. ముఖ్యంగా ఇక్కడ డ్రైవర్లు హారన్లను వాడే విధానం, వాటికి ఉండే డిమాండ్ గురించి ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక చిన్న వీడియోలో.. ప్రపంచంలోనే అత్యంత గట్టిగా, ఎక్కువ కాలం మన్నే హారన్లు ఇండియాలోనే అవసరమవుతాయని ఆయన చెప్పారు.

**ఎక్కువ కాలం మన్నేలా.. గట్టిగా మోగేలా..**

వీడియోలో ఫార్లీ ఒక ప్రశ్న అడుగుతూ మాట్లాడారు... "ప్రపంచంలో ఏ దేశానికి అత్యంత గట్టి హారన్ డిజైన్ అవసరం..?" కొన్ని దేశాల్లో హారన్లను కేవలం ప్రమాదాలు జరగకుండా చూసుకోవడానికి, ఎప్పుడో ఒకసారి మాత్రమే వాడతారని ఆయన చెప్పారు. కానీ ఇండియాలో మాత్రం పరిస్థితి వేరు. ఇక్కడి హారన్లు చాలా బలంగా ఉండాలి, ఎక్కువ కాలం పాడవకుండా పని చేయాలి, అలాగే వేరే దేశాల కంటే చాలా ఎక్కువగా మోగాల్సి ఉంటుంది. అందుకే ఈ ప్రశ్నకు సమాధానం "ఇండియా" అని ఆయనే చెప్పారు.

**హారన్ కొట్టడం ఇక్కడ ఒక అలవాటు**

విదేశాల్లో అనవసరంగా హారన్ కొడితే తప్పుగా చూస్తారు. కానీ భారతదేశంలో రోడ్డుపై వెళ్లేటప్పుడు తోటి డ్రైవర్లతో మాట్లాడటానికి, సైడ్ అడగటానికి లేదా ట్రాఫిక్‌లో ముందుకు వెళ్లడానికి హారన్ కొట్టడం ఒక సాధారణ అలవాటుగా మారిపోయిందని ఫార్లీ వివరించారు. ఇక్కడ ప్రతిరోజు డ్రైవింగ్‌లో హారన్ అనేది ఒక ముఖ్యమైన భాగం.

**ట్రక్కులపై ఉండే స్పెషల్ మెసేజ్**

ఈ చర్చలో మన దేశంలోని ట్రక్కుల వెనుక భాగంలో కనిపించే "హార్న్ ఓకే ప్లీజ్" అనే బోర్డుల గురించి కూడా మాట్లాడుకున్నారు. వేరే వాహనాలను ఓవర్‌టేక్ చేసేటప్పుడు హారన్ కొట్టమని చెప్పడానికే వీటిని రాస్తారని పేర్కొన్నారు. అంతేకాదు, ఇండియాలోని వాహనాలకు మామూలు హారన్లతో పాటు, సైడ్ అడగడానికి ప్రత్యేకమైన 'పాసింగ్ హారన్లు' కూడా ఉంటాయని చెప్పారు.

**కంపెనీలకు ఇదొక సవాల్**

ఏదైనా ఒక దేశంలో కార్లను అమ్మాలనుకున్నప్పుడు.. అక్కడి ప్రజల డ్రైవింగ్ అలవాట్లకు, సంస్కృతికి తగ్గట్టుగా కార్ల విడిభాగాలను తయారు చేయాల్సి ఉంటుంది. ఫోర్డ్ లాంటి పెద్ద కంపెనీలు భారతదేశం లాంటి మార్కెట్ కోసం కార్లను తయారు చేసేటప్పుడు, ఇక్కడి భారీ వినియోగాన్ని తట్టుకునేలా హారన్లను మరింత బలంగా డిజైన్ చేయాల్సి వస్తుందని ఫార్లీ అభిప్రాయపడ్డారు. గ్లోబల్ మార్కెట్లలో వాహనాలను సక్సెస్ చేయాలంటే స్థానిక అలవాట్లను అర్థం చేసుకోవడం ఎంత ముఖ్యమో ఈ విషయం స్పష్టం చేస్తోంది.

# పెట్రోల్ జీఎస్టీ కిందకు తీసుకొస్తే లీటర్‌కు రూ.34 తగ్గుతుందా..? ఇవిగో అసలైన లెక్కలు..




దేశంలో ఇంధన ధరల మంట సామాన్యుడికి చుక్కలు చూపిస్తోంది. గడిచిన 8 రోజుల్లోనే 3 సార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో పలు నగరాల్లో లీటర్ పెట్రోల్ ధర వంద మార్కును దాటేసింది. దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ రూ.99.51కి చేరింది. దీంతో పెట్రోల్, డీజిల్‌ను వెంటనే +ూ పరిధిలోకి తీసుకురావాలనే డిమాండ్ మరోసారి బలంగా వినిపిస్తోంది. దీనివల్ల భారీ ధరల నుండి ప్రజలకు విముక్తి లభిస్తుందని కోరుతూ చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ చైర్మన్ బ్రిజేష్ గోయల్ స్వయంగా ప్రధాని మోడీకి లేఖ రాశారు. పన్నుల బాదుడును గమనిస్తే.. మనం కొనే ఇంధనం ధరలో సగానికి పైగా పన్నులే ఉంటున్నాయి. ఒకే దేశం-ఒకే పన్ను నినాదంతో 2017లో మోడీ సర్కార్ జీఎస్టీ పన్ను విధానాన్ని అమలులోకి తెచ్చినప్పటికీ.. పెట్రోల్, డీజిల్‌ను దీని నుండి మినహాయించారు. ఫలితంగా రాష్ట్రాలు తమ ఇష్టానుసారంగా వ్యాట్ విధిస్తూ ప్రజలపై భారం మోపుతున్నాయి. దీనివల్ల దేశవ్యాప్తంగా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకమైన ధరలు అమలవుతూ వినియోగదారులను గందరగోళానికి గురిచేస్తున్నాయి.

**పన్నుల అసలు లెక్క ఇదే (ఢిల్లీలోని రేట్ల ప్రకారం):**

లీటర్ పెట్రోల్ అసలు ధర కేవలం రూ.66.29 మాత్రమే. కానీ మన చేతికి వచ్చేసరికి అది రూ.100 కి ఎలా చేరుతుందో ఈ లెక్క చూస్తే అర్థమవుతుంది. పెట్రోల్ అసలు ధర రూ.66.29 కాగా.. దీనిపై కేంద్ర ప్రభుత్వం విధించే ఎక్సైజ్ డ్యూటీ లీటరుకు రూ.11.90 గా ఉంది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వాలు విధించే వ్యాట్ లీటరుకు రూ.16.03 గా ఉంది. వీటన్నింటితో పాటు బంక్ నిర్వాహకులకు ఇచ్చే డీలర్ కమిషన్ లీటరుకు రూ. 4.42గా ఉంది. ఇవన్నీ కలిపి మొత్తం ధర రూ.99.51 కి చేరుతోంది దేశరాజధాని ఢిల్లీలో. రేట్లు ఎక్కువగా ఉన్న ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మరో రూ.15 వరకూ లీటరుకు పన్నులు కలిపి వసూలు చేస్తున్నాయి. అంటే ఏపీ తెలంగాణలోని ప్రజలు ప్రతి లీటర్ పెట్రోల్‌పై దాదాపు రూ.45 నుంచి రూ.50 వరకూ కేవలం పన్నులు, డీలర్ మార్జిన్ రూపంలోనే వెళ్తోంది.

ఇక డీజిల్ విషయానికి వస్తే దాని అసలు ధర రూ.67.36 కాగా.. ఎక్సైజ్ డ్యూటీ రూ.7.80, వ్యాట్ రూ.13.39, డీలర్ మార్జిన్ రూ.3.03 గా ఉంది. అంటే డీజిల్‌పై కూడా రూ. 24 కేవలం పన్నులు, మార్జిన్ రూపంలోనే సామాన్యుడిపై భారంగా మారుతోంది ఢిల్లీలో. తెలుగు రాష్ట్రాల్లో అమ్మకపు రేట్ల ప్రకారం ఈ బాదుడు ఇంకా ఎక్కువగానే కొనసాగుతోంది.

**18% జీఎస్టీ విధిస్తే.. ఏపీ తెలంగాణలో పెట్రోల్ రేట్లివే:**

ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీ, రాష్ట్రాల వ్యాట్‌లను రద్దు చేసి పెట్రోల్‌ను 18 శాతం జీఎస్టీ పరిధిలోకి తీసుకువస్తే రేట్లు భారీగా తగ్గుతాయి. ట్యాక్స్ లేని పెట్రోల్ ధర రూ. 66.29 పై 18% జీఎస్టీ లెక్కిస్తే పన్ను కేవలం రూ.11.93 మాత్రమే అవుతుంది. అప్పుడు డీలర్ మార్జిన్ రూ.4.42 కలిపినా కూడా లీటర్ పెట్రోల్ ధర రూ.78.22 లకే లభిస్తుంది. అంటే ప్రస్తుతం హైదరాబాదులో ఉన్న పెట్రోల్ లీటరు రేటు రూ.112 కంటే రూ.34 తగ్గుతుంది. ఇక ఏపీలో లీటరు రూ.114 వరకూ ఉండగా జీఎస్టీ అమలైతే లీటరుపై రూ.36 వరకూ భారం తగ్గుతుంది. ఇది నిత్యావసరాల రేట్లు తగ్గి ప్రజలపై ద్రవ్యోల్బణ భారం తగ్గేందుకు తోడ్పడుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

# కొత్త కారు కొంటున్నారా? పాత కారు 'నో-క్లెయిమ్ బోనస్'తో ఇన్సూరెన్స్ ప్రీమియంపై 50% డిస్కౌంట్ పొందండిలా!




మంచి డ్రైవింగ్ ట్రాక్ రికార్డ్ ఉన్న కారు యజమానులకు మోటార్ ఇన్సూరెన్స్ కంపెనీలు ఇచ్చే అద్భుతమైన బహుమతి 'నో-క్లెయిమ్ బోనస్'. అయితే కొత్త కారు కొనేటప్పుడు పాత కారుకు ఉన్న ఎన్‌సీబీని బదిలీ చేయడం ద్వారా ఇన్సూరెన్స్ ప్రీమియంపై భారీగా డబ్బు ఆదా చేసుకోవచ్చనే విషయం చాలా మందికి అవగాహన ఉండదు. అవును వరుసగా 5 ఏళ్లపాటు ఎలాంటి క్లెయిమ్ చేసుకోని వాహనదారులు తమ కొత్త కారు 'ఓన్ డ్యామేజ్' ప్రీమియంపై గరిష్టంగా 50% వరకు డిస్కౌంట్ పొందవచ్చు తెలుసా.

చాలామంది పాత కారును అమ్మేసేటప్పుడు ఈ బోనస్‌ను వదిలేస్తుంటారు. కానీ ఎన్‌సీబీ అనేది వాహనానికి కాదు, వాహన యజమానికి లింక్ అయి ఉంటుందని గమనించాలి. కాబట్టి పాత కారును అమ్మే ముందే ఈ ప్రయోజనాన్ని సురక్షితంగా దాచుకోవాలని పాలసీబజార్ మోటార్ ఇన్సూరెన్స్ హెడ్ పారస్ పస్రిచా సూచిస్తున్నారు.

**ఎన్‌సీబీ బోనస్ ఎలా పెరుగుతుంది?**

యాక్సిడెంట్ క్లెయిమ్‌లు చేయని ప్రతి సంవత్సరానికి ఈ డిస్కౌంట్ శాతం క్రమంగా పెరుగుతూ వెళ్తుంది:

మొదటి క్లెయిమ్ రహిత సంవత్సరం తర్వాత: 20% డిస్కౌంట్

రెండవ సంవత్సరం తర్వాత: 25% డిస్కౌంట్

మూడవ సంవత్సరం తర్వాత: 35% డిస్కౌంట్

నాల్గవ సంవత్సరం తర్వాత: 45% డిస్కౌంట్

ఐదు సంవత్సరాల తర్వాత: 50% డిస్కౌంట్

ఈ 50% అనేది గరిష్ట పరిమితి. అయితే ఈ డిస్కౌంట్ కేవలం 'ఓన్ డ్యామేజ్' ప్రీమియంకు మాత్రమే వర్తిస్తుంది. తప్పనిసరి థర్డ్-పార్టీ ఇన్సూరెన్స్ ప్రీమియంకు మాత్రం వర్తించదని గుర్తుంచుకోండి.

**ఎన్‌సీబీని కొత్త కారుకు ఎలా ట్రాన్స్‌ఫర్ చేయాలి?**

పాత కారు అమ్మిన తర్వాత, పాలసీదారుడు ప్రస్తుత ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి 'ఎన్‌సీబీ రిటెన్షన్' లేదా 'ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్' కోసం అప్లై చేసుకోవాలి. ఇది మీ బోనస్‌కు సాక్ష్యం లాగా పనిచేస్తుంది. ఒకే రకమైన వాహనాల మధ్య మాత్రమే ఈ బదిలీ సాధ్యమవుతుంది. అంటే కారు నుంచి మరో కారుకు లేదంటే టూ-వీలర్ నుంచి మరో టూ-వీలర్‌కు మాత్రమే ఇది వర్తిస్తుందనమాట. ఇందులో పెట్రోల్, డీజిల్, హైబ్రిడ్ లేదా ఎలక్ట్రిక్ వాహనం అనే తేడాలు లేకుండా.. అన్నింటికీ బదిలీ చేసుకోవచ్చు. కొత్త కారుకు ఇన్సూరెన్స్ తీసుకునేటప్పుడు ఈ సర్టిఫికెట్‌ను సమర్పిస్తే డిస్కౌంట్ వస్తుందన్నమాట.

ఈ నో క్లెయిమ్ బోనస్ రిటెన్షన్ సర్టిఫికేట్ జారీ చేసిన తేదీ నుంచి 3 ఏళ్ల వరకు చెల్లుబాటు అవుతుంది. పాత కారు అమ్మిన వెంటనే కొత్త కారు కొనకపోయినా.. ఈ మూడేళ్ల గ్యాప్‌లో ఎప్పుడు కొన్నా పాత బోనస్‌ను వాడుకోవచ్చు. కొత్త కారు కోసం వేరే ఇన్సూరెన్స్ కంపెనీని ఎంచుకున్నప్పటికీ ఈ సర్టిఫికేట్ చెల్లుతుందని గుర్తుంచుకోండి. అయితే 3 ఏళ్లు దాటితే మాత్రం ఈ బెనిఫిట్ రద్దయిపోతుంది. మళ్లీ మొదటి నుంచి బోనస్ సంపాదించుకోవాల్సి ఉంటుంది.

**పాత కారు కొన్న వ్యక్తి చేయాల్సిన పని..**

కారును అమ్మేసిన వ్యక్తి ఎన్‌సీబీ సర్టిఫికేట్ తన వద్ద ఉంచుకున్నప్పటికీ..

పాత కారును కొనుక్కున్న న్యూ ఓనర్ పేరు మీదకు ఇన్సూరెన్స్‌ను 14 రోజుల్లోపు బదిలీ చేయాలి. దీనికోసం ఆర్సీ ట్రాన్స్ఫర్ డాక్యుమెంట్లను ఇన్సూరెన్స్ కంపెనీకి సమర్పించాల్సి ఉంటుంది. వాహనం అమ్మిన తర్వాత లీగల్ సమస్యలు రాకుండా ఉండటానికి, థర్డ్-పార్టీ ఇన్సూరెన్స్ కవరేజ్ నిరంతరాయంగా కొనసాగడానికి ఇది చాలా ముఖ్యం.

# దీర్ఘకాల పెట్టుబడులతోనే మేలు.. సహనంతోనే సంపద సృష్టి.. ఎస్బీఐ మ్యూచువల్ ఫండ్స్ రిపోర్ట్




సరైన మ్యూచువల్ ఫండ్ లేదా పెట్టుబడి సాధనాన్ని ఎంచుకోగానే లాభాలు రావని, తదనంతరం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటామనేదే కీలకమని ఎస్?బీఐ మ్యూచువల్? ఫండ్స్ ?రిపోర్ట్ ?తెలిపింది. దీని ప్రకారం.. మార్కెట్ ఎప్పుడు పెరుగుతుందో, ఎప్పుడు తగ్గుతుందో చూసి పెట్టుబడి పెట్టడం కంటే... దీర్ఘకాలం పెట్టుబడిని కొనసాగించడమే మంచిది. ఆదాయం పెరిగినప్పుడు దానికి అనుగుణంగా పెట్టుబడులను పెంచుకుంటూ పోవాలి. ఏటా సిప్? మొత్తాన్ని టాప్ అప్ చేయడం ద్వారా దీర్ఘకాలంలో మంచి ప్రయోజనాలు పొందవచ్చు. మార్కెట్ ఒడిదొడుకులను తట్టుకుని నిలబడాలంటే అత్యవసర నిధి తప్పనిసరి. మార్కెట్లో అనిశ్చితి ఉన్నా సిప్?లను, ఫండ్స్‌ను మార్చకూడదు.

# మూడేళ్లలో 50 ఇండస్ట్రియల్ పార్కులు.. భవ్య పథకంలో రూ.33 వేల660 కోట్ల పెట్టుబడి..రాష్ట్రాలకు కేంద్రం ఆఫర్



భారత్ ఆద్యోగిక్ వికాస్ యోజన (భవ్య) పథకం కింద 50 పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు నాలుగు నెలల గడువు ఇచ్చింది. రూ.33,660 కోట్లతో ఈ పథకాన్ని చేపట్టనున్నారు. దేశవ్యాప్తంగా 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయడానికి కేంద్ర కేబినెట్ గత మార్చి 18న ఆమోదం తెలిపింది. దాదాపు మూడేళ్లలో వీటి నిర్మాణం పూర్తవుతుంది.

ప్రపంచ స్థాయి పారిశ్రామిక మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడం, ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచడం, దేశ ఆర్థిక వృద్ధిని ముందుకు తీసుకెళ్లడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈ వివరాలను వెల్లడించారు. మొదటి రెండు నెలల్లో 20 పార్కులకు, ఆ తర్వాతి రెండు నెలల్లో మరో 30 పార్కులకు రాష్ట్రాల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. మొదటి దశలో ఈ 50 పార్కులకు అనుమతులు ఇస్తారని, మిగిలిన 50 పార్కులను తదుపరి దశలో చేపడతారని వివరించారు. రాష్ట్రాలు, ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ పథకాన్ని అమలు చేయనున్నారు.

**గరిష్టంగా వెయ్యి ఎకరాల్లో**

ఈ పథకం కింద 100 నుంచి 1,000 ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఎకరానికి రూ.కోటి వరకు ఆర్థిక సహాయం అందిస్తారు. కొండ ప్రాంత రాష్ట్రాల్లో 25 ఎకరాల్లో కూడా పార్కు ఏర్పాటుకు అనుమతి ఇస్తారు. భూమి, నీరు, విద్యుత్ వంటి మెరుగైన వసతులు కల్పించే రాష్ట్రాలు పెట్టుబడిదారులను ఎక్కువగా ఆకర్షించే అవకాశం ఉంది. రాజస్థాన్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, హర్యానా రాష్ట్రాలు వీటిపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నాయి.

దరఖాస్తులకు వేగంగా అనుమతులు లభించాలంటే రాష్ట్రాలు ప్రత్యేక ప్రయోజన సంస్థలను (ఎస్?పీవీలు) ఏర్పాటు చేయాలి. ప్లానింగ్ అథారిటీని నోటిఫై చేయడంతో పాటు సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని తీసుకురావాలి. ఈ పార్కులు లక్షలాది మందికి కొత్త అవకాశాలను అందిస్తాయి. ముఖ్యంగా ఎంఎస్?ఎంఈలు, స్టార్టప్‌లు, ప్రపంచ పెట్టుబడిదారులకు ఎంతో మేలు చేస్తాయని మంత్రి పీయూష్? గోయల్? అన్నారు.

# చిన్న సాకుతో క్లెయిమ్ ఎగ్గొట్టిన ఇన్సూరెన్స్ కంపెనీ.. దిమ్మతిరిగే షాక్ ఇచ్చిన కన్జూమర్ కోర్టు

ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి పాలసీ కొనటం ఎంత ఈజీనో అవసరమైనప్పుడు క్లెయిమ్ పొందటం కూడా అంతే కష్టం అన్నట్లుగా మారింది పరిస్థితి. హెల్త్ ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ అప్రూవ్ చేసేటప్పుడు కంపెనీలు టెక్నికల్ లోపాలు, కఠినమైన నిబంధనలను సాకుగా చూపి క్లెయిమ్స్ రిజెక్ట్ చేయడం తరచూ చూస్తుంటాం. కేవలం కొన్ని గంటల హాస్పిటలైజేషన్ సమయం తక్కువగా ఉందనే కారణంతో క్లెయిమ్ తిరస్కరించిన ఒక ఇన్సూరెన్స్ కంపెనీకి త్రిసూర్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ కోలుకోలేని గట్టి షాక్ ఇచ్చింది.కరోనా సోకిన ఒక పాలసీదారుడు అక్టోబర్ 16 నుండి 19, 2020 వరకు ఆసుపత్రిలో చికిత్స పొందారు. అయితే పాలసీ రూల్స్ ప్రకారం కనీసం 72 గంటల పాటు నిరంతరాయంగా ఆసుపత్రిలో ఉండాలి. కానీ సదరు వ్యక్తి కేవలం 70 గంటలు మాత్రమే ఆసుపత్రిలో ట్రీట్మెంట్ తీసుకున్నాడని.. అంటే 2.5 గంటల సమయం తక్కువగా ఉందంటూ ఇన్సూరెన్స్ కంపెనీ రూ. లక్ష క్లెయిమ్‌ను రిజెక్ట్ చేసింది.దీనిపై విచారణ జరిపిన కన్స్యూమర్ కోర్ట్.. ఇన్సూరెన్స్ కంపెనీల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వైద్య విజ్ఞానం, సాంకేతికత పెరగడం వల్ల ప్రస్తుతం ఆసుపత్రిలో ఉండే సమయం తగ్గిందని, తక్కువ సమయం ఉన్నంత మాత్రాన వ్యాధి తీవ్రత తక్కువగా ఉందని అర్థం కాదని స్పష్టం చేసింది. కేవలం 2.5 గంటల సమయం తక్కువగా ఉండటం అనేది పాలసీ ఉద్దేశాన్ని దెబ్బతీసే పెద్ద తప్పిదం కాదని కోర్టు తేల్చి చెప్పింది.ఇన్సూరెన్స్ కంపెనీలు తమ రూల్స్ అర్థవంతంగా, వినియోగదారులకు మేలు చేసే విధంగా వర్తింపజేయాలి తప్ప.. క్లెయిమ్స్ నిరాకరించడానికి సాకులుగా వాడుకోకూడదని కమిషన్ పేర్కొంది. బాధితుడికి ఇవ్వాల్సిన రూ.లక్ష ఇన్సూరెన్స్ మొత్తంతో పాటు, మానసిక వేదనకు గురిచేసినందుకు రూ.10వేలు పరిహారం, కోర్టు ఖర్చుల కింద రూ.5వేలు చెల్లించాలని ఇన్సూరెన్స్ సంస్థను ఆదేశించింది. అంతేకాకుండా కేసు ఫైల్ చేసిన నాటి నుండి 9 శాతం వార్షిక వడ్డీతో ఈ మొత్తాన్ని చెల్లించాలని తీర్పునిచ్చింది. టెక్నికల్ సాకులతో క్లెయిమ్స్ రిజెక్ట్ చేసే హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఈ తీర్పు ఒక హెచ్చరిక లాంటిదే.



# వేసవిలో రోజూ పెరుగన్నం తినండి..
# ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు..

వేసవికాలంలో శరీరానికి చల్లదనం ఇచ్చే ఆహారాలను తీసుకోవడానికి ప్రజలు ఎక్కువగా ఇష్టపడతారు. అలాంటి ఆహారాల్లో పెరుగన్నం ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. తేలికగా జీర్ణమయ్యే ఈ సంప్రదాయ వంటకం వేడికాలంలో శరీరానికి ఉపశమనం కలిగించడమే కాకుండా పొట్టకు కూడా హాయిని ఇస్తుంది. అయితే రెండు వారాల పాటు ప్రతిరోజూ పెరుగన్నం తింటే శరీరంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో తెలుసుకోవాలనే ఆసక్తి చాలామందిలో ఉంటుంది. నిపుణుల ప్రకారం, ఇది జీర్ణక్రియ నుంచి హైడ్రేషన్ వరకు పలు ప్రయోజనాలను అందిస్తుందని చెబుతున్నారు. పెరుగులో ఉండే ప్రోబయోటిక్స్ ఆరోగ్యకరమైన గట్ (జీర్ణ వ్యవస్థ) బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడతాయి. అందువల్ల పెరుగన్నం తరచూ తింటే జీర్ణక్రియ మెరుగుపడటంతోపాటు కడుపు ఉబ్బరం, ఆమ్లత్వం వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. అన్నం మృదువుగా ఉండటం వల్ల వేసవిలో సులభంగా జీర్ణమవుతుంది. ఫెర్మెంటెడ్ ఫుడ్స్‌ను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం గట్ ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తుందని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

**వేసవి సమస్యలను తగ్గిస్తుంది..**

పెరుగన్నం సహజసిద్ధంగా శరీరానికి చల్లదనం అందించే ఆహారం. పెరుగులో నీటి శాతం ఎక్కువగా ఉండటంతోపాటు పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్స్ కూడా ఉంటాయి. ఇవి శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడటంలో సహాయపడతాయి. వేసవిలో డీహైడ్రేషన్, అలసట సమస్యలను తగ్గించడంలో పెరుగన్నం ఉపయోగపడుతుందని చెబుతున్నారు. దోసకాయ, కరివేపాకు వంటి పదార్థాలు కలిపితే మరింత చల్లదనం లభిస్తుంది. అంతేకాకుండా అధిక మసాలా లేదా నూనెతో చేసిన వంటకాలతో పోలిస్తే పెరుగన్నం తేలికగా ఉంటుంది. అన్నంలో కార్బోహైడ్రేట్లు ఉండటం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. పెరుగులో ఉండే కొద్దిపాటి ప్రోటీన్, కొవ్వు కలిసి ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తాయి. దీనివల్ల మధ్యాహ్న సమయంలో అలసట తగ్గి శక్తి స్థాయిలు స్థిరంగా ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

**రోగ నిరోధక శక్తికి..**

పెరుగులోని ప్రోబయోటిక్స్ రోగనిరోధక శక్తిని కూడా బలోపేతం చేయడంలో సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. గట్ ఆరోగ్యం మెరుగుపడితే శరీర రక్షణ వ్యవస్థ కూడా మెరుగ్గా పనిచేస్తుందని చెబుతున్నారు. రెండు వారాల వ్యవధిలోనే కొంతమేర జీర్ణ సమస్యలు తగ్గినట్లు చాలామంది గమనించే అవకాశం ఉందని వివరిస్తున్నారు. అయితే ప్రతిరోజూ పెరుగన్నమే తినడం వల్ల పోషకాల వైవిధ్యం తగ్గే ప్రమాదం కూడా ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పెరుగన్నంలో ఐరన్, ఫైబర్ వంటి కొన్ని పోషకాలు తక్కువగా ఉంటాయి. కాబట్టి కూరగాయలు, పప్పులు, పండ్లు వంటి ఇతర ఆహారాలను కూడా సమతులంగా తీసుకోవడం అవసరం. క్యారెట్ తురుము, దానిమ్మ గింజలు, వేయించిన గింజలు కలిపి తింటే ఈ వంటకం మరింత పోషకవంతంగా మారుతుంది.

**బరువు తగ్గేందుకు..**

ఇక పెరుగన్నాన్ని సరైన మోతాదులో తీసుకుంటే బరువు నియంత్రణకు కూడా ఉపయోగపడుతుంది. ఇది ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉంచి మధ్యలో అనవసరమైన స్నాక్స్ తినే అలవాటును తగ్గిస్తుంది. అయితే అన్నం ఎక్కువగా తీసుకుంటే క్యాలరీలు పెరిగే అవకాశం ఉండటంతో పరిమిత మోతాదులో తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. వేసవిలో రెండు వారాల పాటు పెరుగన్నం తీసుకోవడం వల్ల శరీరానికి చల్లదనం, జీర్ణక్రియలో మెరుగుదల, తేలికైన అనుభూతి వంటి ప్రయోజనాలు కలిగే అవకాశం ఉంటుంది. అయితే సమతుల ఆహారంతోపాటు ఇతర పోషకాలు కూడా అందేలా జాగ్రత్తపడితేనే పూర్తి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరిచే అద్భుతమైన పదార్థం ఇది.. కానీ జాగ్రత్తగా తీసుకోవాల్సిందే..



వేసవి కాలం కావడంతో శరీరానికి చల్లదనం ఇచ్చే ఆహారాలు, పానీయాల వినియోగం పెరుగుతోంది. శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే సంప్రదాయ పదార్థాల్లో గోండ్ కతీరా కూడా ఒకటి. సహజసిద్ధమైన ఈ గమ్‌ను చాలామంది శర్బత్‌లు, మిఠాయిలు, కూలింగ్ డ్రింక్స్‌లో ఉపయోగిస్తుంటారు. శరీరాన్ని చల్లగా ఉంచడంలో, హైడ్రేషన్ మెరుగుపరచడంలో ఇది సహాయపడుతుంది. అయితే గోండ్ కతీరాను సరైన సమయంలో, సరైన మోతాదులో తీసుకోవడం చాలా ముఖ్యమని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. పోషకాహార నిపుణుల ప్రకారం, గోండ్ కతీరాను ఉదయం ఖాళీ కడుపుతో లేదా మధ్యాహ్నానికి ముందు సమయంలో తీసుకోవడం ఉత్తమం. ముఖ్యంగా వేసవిలో దీనిని రోజులో తొందరగా తీసుకోవడం వల్ల శరీరానికి చల్లదనం ఎక్కువగా అందుతుందని చెబుతున్నారు. రాత్రి సమయంలో లేదా అధిక మోతాదులో తీసుకుంటే జీర్ణక్రియ మందగించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి ఇది భారంగా అనిపిస్తుందని పేర్కొంటున్నారు.

**సరైన విధంగా నానబెట్టాలి..**

గోండ్ కతీరా నీటిలో నానిన తర్వాత జెల్‌లా మారుతుంది. ఇదే దాని చల్లదనానికి ప్రధాన కారణం. అయితే ఈ జెల్ ఆకృతి కొందరిలో జీర్ణక్రియను నెమ్మదింపజేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే దీన్ని సరైన విధంగా తీసుకోవడం అవసరమని సూచిస్తున్నారు. గోండ్ కతీరాను తీసుకునే ముందు ఒకటి నుంచి రెండు టీ స్పూన్ల మోతాదులో రాత్రంతా నీటిలో నానబెట్టాలని సూచిస్తున్నారు. తరువాత తయారైన జెల్‌లో ఒకటి నుంచి రెండు టేబుల్ స్పూన్ల వరకు తీసుకోవచ్చు. దీన్ని తగినంత ద్రవాలతో కలిపి తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. అయితే పొడిగా నేరుగా తినకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే గోండ్ కతీరా అందరికీ ఒకేలా అనుకూలించదని కూడా నిపుణులు చెబుతున్నారు. కడుపు ఉబ్బరం, ఐబీఎస్, తరచుగా గ్యాస్ సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే తక్కువ బీపీ ఉన్నవారు, ఇప్పటికే అధిక ఫైబర్ ఆహారం తీసుకునేవారు, జీర్ణక్రియ నెమ్మదిగా ఉండేవారు కూడా మోతాదుపై శ్రద్ధ పెట్టాలని చెబుతున్నారు. రోజంతా తక్కువ నీరు తాగే అలవాటు ఉన్నవారికి కూడా ఇది అసౌకర్యం కలిగించే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

**భారీ భోజనం తరువాత వద్దు..**

అనారోగ్యం నుంచి కోలుకుంటున్నవారు లేదా ఆకలి తక్కువగా ఉన్నవారు కూడా దీన్ని జాగ్రత్తగా తీసుకోవాలని సూచిస్తున్నారు. కొంతమంది మహిళలకు పీరియడ్స్ సమయంలో గోండ్ కతీరా తీసుకుంటే అధిక చల్లదనం కారణంగా అసౌకర్యంగా అనిపించే అవకాశం ఉంటుందని నిపుణులు వివరిస్తున్నారు. వ్యాయామానికి ముందు, భారీ భోజనం చేసిన వెంటనే లేదా మందులతో పాటు గోండ్ కతీరా తీసుకోవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మందులు తీసుకునే సమయానికి గోండ్ కతీరా మధ్య కనీసం రెండు నుంచి మూడు గంటల గ్యాప్ ఉండాలని సూచిస్తున్నారు. సరైన మోతాదులో, సరైన సమయంలో తీసుకుంటే గోండ్ కతీరా వేసవిలో శరీరానికి చల్లదనం అందించే మంచి సహజ పదార్థంగా ఉపయోగపడుతుంది. అయితే వ్యక్తిగత జీర్ణక్రియ, నీటి వినియోగం, ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తీసుకోవడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

# ఎండలు పెరుగుతున్న వేళ.. ఆయుష్ మంత్రిత్వ శాఖ సూచనలు..



దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు ప్రమాదకర స్థాయికి చేరుతున్న నేపథ్యంలో కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖతోపాటు ఆరోగ్య సేవల విభాగం ప్రజలకు కీలక సూచనలు జారీ చేసింది. తీవ్రమైన ఎండల ప్రభావం వల్ల డీహైడ్రేషన్, హీట్ ఎగ్జాస్షన్, కండరాల పట్టేయడం, మూర్ఛ, తీవ్రమైన పరిస్థితుల్లో హీట్‌స్ట్రోక్ వంటి ప్రాణాపాయ సమస్యలు తలెత్తే అవకాశముందని హెచ్చరించింది. ముఖ్యంగా తలనిర్భంధం, వాంతులు, తలనొప్పి, గందరగోళం, వేగంగా గుండె కొట్టుకోవడం, గాఢ పసుపు రంగు మూత్రం, అపస్మారక స్థితి వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించింది. వేసవిలో దాహం వేయకపోయినా తరచూ నీరు తాగడం చాలా ముఖ్యమని సూచించింది. దాహం లేకపోవడం అంటే శరీరానికి నీరు అవసరం లేదని కాదని స్పష్టం చేసింది. శరీరాన్ని చల్లగా ఉంచేందుకు ఇంట్లో తయారు చేసే సంప్రదాయ పానీయాలను తీసుకోవాలని సూచించింది.

**లస్సీ, కొబ్బరి నీళ్లు..**

చాస్, లస్సీ వంటి పానీయాలు వేసవిలో శరీరాన్ని చల్లబరచడంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపింది. ఇవి శరీరానికి తేమను అందించడమే కాకుండా జీర్ణక్రియకు కూడా సహాయపడతాయని పేర్కొంది. కొబ్బరి నీరు సహజ ఎలక్ట్రోలైట్స్‌తో నిండిన ఉత్తమ పానీయంగా పేర్కొంది. ఇది శరీరంలో కోల్పోయిన ఖనిజాలను తిరిగి భర్తీ చేయడంలో సహాయపడుతుందని తెలిపింది. నిమ్మరసం వేసవిలో అత్యంత సులభమైన, ప్రభావవంతమైన పానీయమని సూచించింది. కొద్దిగా ఉప్పు కలిపి తీసుకుంటే శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుతుందని పేర్కొంది. సత్తు పానీయం కూడా వేసవిలో శక్తిని ఇచ్చే చల్లని పానీయంగా సూచించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉపయోగించే ఈ పానీయం శరీర వేడిని తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపింది. అలాగే ఆమ్ పన్నా శరీర ఉష్ణోగ్రతను తగ్గించి చెమట ద్వారా కోల్పోయిన లవణాలను భర్తీ చేస్తుందని పేర్కొంది. హీట్ ఎగ్జాస్షన్ నివారణలో ఇది ఉపయోగకరమని తెలిపింది. బేల్ శర్బత్‌ను సహజ శీతల పానీయంగా వివరించింది. ఇది శరీరానికి చల్లదనాన్ని అందించడంలో సహాయపడుతుందని పేర్కొంది.

**మజ్జిగ, పుచ్చకాయ..**

ఇక దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి చెందిన నన్నారి పానకం కూడా వేసవిలో ఉపయోగకరమైన పానీయమని తెలిపింది. నన్నారి సిరప్, నిమ్మరసం, సబ్జా గింజలు కలిపి తయారుచేసే ఈ పానీయం శరీరాన్ని తాజాగా ఉంచుతుందని పేర్కొంది. మజ్జిగలో ఉసిరికాయ, కరివేపాకు, అల్లం, సేంద్రీయ ఉప్పు కలిపి తయారు చేసే గూస్‌బెర్రీ బటర్‌మిల్క్ కూడా శరీరానికి చల్లదనాన్ని అందిస్తుందని సూచించింది. వేసవిలో ఎక్కువ నీటి శాతం ఉన్న పండ్లు, కూరగాయలు తీసుకోవాలని సూచించింది. పుచ్చకాయ శరీరాన్ని వెంటనే చల్లబరచడంలో సహాయపడుతుందని తెలిపింది. తర్బూజా కూడా శరీరానికి తేమను అందించే ఉత్తమ పండుగా పేర్కొంది. దోసకాయను సలాడ్, రైతా లేదా నేరుగా ఉప్పుతో తీసుకోవచ్చని, ఇది శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపింది.

**ద్రాక్ష, కూరగాయలు..**

ద్రాక్షలో సహజ చక్కెరలు, నీటి శాతం అధికంగా ఉండటంతో శక్తిని నిలబెట్టడంలో ఉపయోగపడుతుందని పేర్కొంది. కొబ్బరి బొండంలోని మృదువైన తురుము కూడా శరీరానికి చల్లదనాన్ని అందించే పోషకాహారంగా సూచించింది. బూడిద గుమ్మడికాయను ఆయుర్వేదం, సిద్ధ వైద్యంలో చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా భావిస్తారని తెలిపింది. దీన్ని వంటల్లో లేదా పానీయాల రూపంలో తీసుకోవచ్చని సూచించింది. టమాటాలు, లెట్యూస్ వంటి నీటి శాతం అధికంగా ఉండే కూరగాయలను తేలికపాటి ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించింది. అలాగే తీవ్రమైన ఎండల సమయంలో మద్యం, అధిక టీ, కాఫీ, కార్బొనేటెడ్ శీతల పానీయాలు, అధిక చక్కెర కలిగిన డ్రింక్స్, ఎక్కువ నూనెతో చేసిన వంటకాలు, అధిక ప్రోటీన్ ఆహారాలను తగ్గించాలని హెచ్చరించింది. ఇవి శరీరంలో వేడిని పెంచి డీహైడ్రేషన్ సమస్యను మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉందని తెలిపింది. సాంప్రదాయ భారతీయ వేసవి ఆహారాలు, పానీయాలు ప్రస్తుత కాలంలో మరింత అవసరమని ఈ మార్గదర్శకాలు స్పష్టం చేస్తున్నాయి.

# టీ20 క్రికెట్లో చరిత్ర సృష్టించిన రువాండా బ్యాటర్

- టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో రువాండా బ్యాటర్ హంజా ఖాన్ సంచలనం
- 65 బంతుల్లో 164 పరుగులతో రెండో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు
- హంజా ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 15 సిక్సర్లు
- రువాండా 288 పరుగులు చేయగా, ఐవరీ కోస్ట్ 17 పరుగులకే ఆలౌట్
- 271 పరుగుల భారీ తేడాతో రువాండా చారిత్రాత్మక విజయం




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో రువాండా ఆటగాడు హంజా ఖాన్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఐవరీ కోస్ట్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 65 బంతుల్లో అజేయంగా 164 పరుగులు చేసి రికార్డుల మోత మోగించాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో పురుషుల టీ20 ఫార్మాట్‌లో రెండో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేసి, చరిత్ర పుటల్లోకి ఎక్కాడు. ఆదివారం నాడు ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ ఆఫ్రికా సబ్-రీజనల్ క్వాలిఫయర్‌లో ఈ అద్భుతం చోటుచేసుకుంది. హంజా ఖాన్ తన విధ్వంసకర ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 15 భారీ సిక్సర్లు బాదాడు. అతని స్ట్రైక్ రేట్ 252.30గా నమోదైంది. ఈ ఇన్నింగ్స్‌తో అతను 2019లో ఐర్లాండ్‌పై ఆఫ్ఘనిస్థాన్ ఆటగాడు హజ్రతుల్లా జజాయ్ చేసిన 162 పరుగుల రికార్డును అధిగమించాడు. ప్రస్తుతం ఈ జాబితాలో ఆస్ట్రేలియా ఆటగాడు ఆరోన్ ఫించ్ నెంబర్ వన్ గా ఉన్నాడు. 2018లో జింబాబ్వేపై ఆరోన్ ఫించ్ 172 పరుగులతో రికార్డు సృష్టించాడు. ఇప్పుడు ఫించ్ తర్వాత రెండో స్థానంలో హంజా ఖాన్ నిలిచాడు.

హంజా ఖాన్ అద్భుత బ్యాటింగ్‌తో రువాండా జట్టు 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 288 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇది టీ20 చరిత్రలో ఏడో అత్యధిక జట్టు స్కోరు కావడం విశేషం. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన ఐవరీ కోస్ట్ జట్టు, రువాండా బౌలర్ల ధాటికి కేవలం 17 పరుగులకే కుప్పకూలింది. ఇది టీ20ల్లో ఐదో అత్యల్ప స్కోరు.దీంతో రువాండా జట్టు 271 పరుగుల భారీ తేడాతో చారిత్రాత్మక విజయం సాధించింది. టీ20 ఫార్మాట్‌లో పరుగుల పరంగా ఇది మూడో అతిపెద్ద విజయం. ఈ ఒక్క మ్యాచ్‌తో రువాండా క్రికెట్‌తో పాటు హంజా ఖాన్ పేరు కూడా ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది.

# ముంబైపై విజయం.. ప్లేఆఫ్స్‌కు రాజస్థాన్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో ముంబయి ఇండియన్స్‌తో జరిగిన తమ చివరి లీగ్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో రాజస్థాన్ చివరి ప్లే ఆఫ్స్ బెర్తు ఖరారు చేసుకుంది. 206 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిన ముంబయి.. నిర్ణీత 20 ఓవర్లలో 175/9 పరుగులు మాత్రమే చేసింది. సూర్య కుమార్ యాదవ్ (60; 42 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) పోరాడినా ముంబయికి ఓటమి తప్పలేదు. హార్దిక్ పాండ్య 34, విల్ జాక్స్ 33 రన్స్ చేశారు. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ 3 వికెట్లు.. యశ్ రాజ్, నాండ్రే బర్గర్, బ్రిజేశ్ శర్మ తలో 2 వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ విజయం సాధించడంతో కోల్‌కతా, పంజాబ్ ప్లే ఆఫ్స్ ఆశలు ఆవిరయ్యాయి. దీంతో ప్రస్తుతం దిల్లీ, కేకేఆర్ మధ్య జరుగుతున్న మ్యాచ్ నామమాత్రంగా మారింది. అంతకుముందు బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 205/8 పరుగులు చేసింది. ధ్రువ్ జురెల్ 38, జోఫ్రా ఆర్చర్ 32, శనక 29, యశస్వి జైస్వాల్ 27, ఫెరీరా 18, పరాగ్ 14, శుభమ్ దూబె 5, వైభవ్ సూర్యవంశీ 4, జడేజా 19లి, నాండ్రె బర్గర్ 10లి రన్స్ చేశారు. వీ× బౌలర్లలో దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. విల్ జాక్స్, ఘజన్‌ఫర్, బాష్ తలో వికెట్ తీశారు.

# టాస్ గెలిచి ఫీల్డింగ్ తీసుకున్న కేకేఆర్.. ఢిల్లీకి లాస్ట్ ఛాన్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ ప్లేఆఫ్స్ రేసులో అత్యంత కీలకమైన చివరి లీగ్ మ్యాచ్‌కు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ సిద్ధమైంది. ఈ మ్యాచ్ ఫలితం పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల ప్లేఆఫ్స్ భవిష్యత్తును తేల్చనుంది. ఈ క్రేజీ ఫైట్‌లో టాస్ గెలిచిన కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే మొదట ఫీల్డింగ్ తీసుకున్నాడు. దాంతో అక్షర్ పటేల్ నేతృత్వంలోని ఢిల్లీ క్యాపిటల్స్ మొదట బ్యాటింగ్‌కు దిగనుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ అజింక్య రహానే మాట్లాడుతూ.. మేము ముందుగా బౌలింగ్ చేయబోతున్నాం.. ప్లేఆఫ్స్ సమీకరణాలు ఏంటో మాకు బాగా తెలుసు.. వికెట్ చూడటానికి చాలా బాగుంది.. మైదానంలోకి వెళ్లి అద్భుతమైన క్రికెట్ ఆడడమే మా ముందున్న లక్ష్యం.. గత ఆరు మ్యాచ్‌లుగా మా టీమ్ పర్ఫార్మెన్స్ చూసి నేను చాలా గర్వపడుతున్నాను.. ఈ మ్యాచ్‌లో కూడా ఎలాంటి మార్పులు లేకుండా అదే టీమ్‌తో బరిలోకి దిగుతున్నామని వెల్లడించారు. ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ మాట్లాడుతూ.. టాస్ గెలిస్తే మేము కూడా మొదట బౌలింగ్ చేయాలనుకున్నాం.. వచ్చే సీజన్‌లో మేము ఎక్కడ మెరుగవ్వాలో చూసుకుంటాం.. ఈ సీజన్‌లో మేము చెడ్డ క్రికెట్ ఆడామని నేను అనుకోను, కానీ మ్యాచ్‌లను మా వైపు తిప్పుకునే కీలకమైన క్షణాలను అందుకోలేకపోయాం.. వాటి నుంచి గుణపాఠాలు నేర్చుకుని భవిష్యత్తుపై దృష్టి పెడతామని పటేల్ పేర్కొన్నాడు.

**ఇరు జట్లు:**

ఢిల్లీ క్యాపిటల్స్: అభిషేక్ పోరెల్, ఖూ రాహుల్ (వికెట్ కీపర్), సాహిల్ పరాఖ్, ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ మిల్లర్, అక్షర్ పటేల్ (కెప్టెన్), అశుతోష్ శర్మ, మాధవ్ తివారీ, ఔకిబ్ నబీ, లుంగీ ఎన్గిడి, మిచెల్ స్టార్క్

కోల్‌కతా నైట్ రైడర్స్: అజింక్య రహానే (కెప్టెన్), తేజస్వి దహియా (వికెట్ కీపర్), కెమెరూన్ గ్రీన్, రోవ్‌మన్ పావెల్, మనీష్ పాండే, రింకు సింగ్, సునీల్ నరైన్, అనుకుల్ రాయ్, కార్తీక్ త్యాగి, వరుణ్ చక్రవర్తి, సౌరభ్ దూబే



సీరత్ కపూర్ సిల్క్ చీరలో టైమ్‌లెస్ గాంభీర్యంతో స్టన్ చేసింది

# రుక్మిణి వసంత్ స్ఫూర్తిదాయక ప్రయాణం!

కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి భారతీయ సినీ వేదికపై అత్యంత వేగంగా దూసుకుపోతున్న యువ నటీమణుల్లో రుక్మిణి వసంత్ ఒకరు. -కాంతార: చాప్టర్ 1- చిత్రంలో అమ్మడు పోషించిన కనకవతి పాత్ర దేశవ్యాప్తంగా సినీ ప్రియుల మనసులను గెలుచుకుంది. ఈ భారీ సక్సెస్ సొగసరిని ప్యాన్-ఇండియా స్టార్‌గా నిలబెట్టడమే కాదు. పరిశ్రమలో రుక్మిణి అపారమైన ప్రతిభను పరిచయం చేసింది. అయితే అమ్మడు కేవలం వెండితెరపైనే కాకుండా నిజ జీవితంలోనూ స్ఫూర్తిదాయకమైన నేపథ్యాన్ని కలిగి ఉందని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

రుక్మిణి వసంత్ భారత సైన్యంలో దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ కుమార్తె. ఆమె తండ్రి కల్నల్ వసంత్ వేణుగోపాల్. 2007లో జమ్మూ కాశ్మీర్‌లోని ఉరీ సెక్టార్‌లో ఉగ్రవాదుల చొరబాటును అడ్డుకునే క్రమంలో వీరమరణం పొందారు. దేశ రక్షణ కోసం ఆయన చేసిన అత్యున్నత త్యాగానికి గాను భారత ప్రభుత్వం ఆయనకు మరణానం తరం అత్యున్నత సైనిక పురస్కారమైన అశోక చక్రతో సత్కరించింది. కర్ణాటక రాష్ట్రం నుండి గౌరవాన్ని అందు కున్న మొదటి వ్యక్తి ఆయనే కావడం విశేషం. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన రుక్మిణి ఆర్మీ వాతావరణంలో క్రమశిక్షణతో పెరిగింది.

తండ్రి మరణం తర్వాత రుక్మిణి జీవితాన్ని ఆమె ఆలోచనా విధానాన్ని ఆమె తల్లి సుభాషిణి వసంత్ ఎంతగానో ప్రభావితం చేశారు. భర్తను కోల్పోయిన తీవ్ర దుఃఖాన్ని భరిస్తూనే ఆ తల్లి వీర రత్న అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి అమరవీరుల కుటుంబాలకు, వారి పిల్లల చదువుల కోసం ఎంతో కృషి చేశారు. బాధను ఎదుర్కొని సమాజానికి తిరిగి సేవ చేయడం ఎలాగో తన తల్లిని చూసే నేర్చుకున్నానని రుక్మిణి పలు సందర్భాల్లో పేర్కొన్నారు. ఆర్మీ నేపథ్యం ఆమెలో ఓ దృఢమైన వ్యక్తిత్వాన్ని, సమాజం పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని పెంపొం దించింది.

కళల పట్ల చిన్నప్పటి నుంచే ఆసక్తి ఉన్న రుక్మిణి లండన్‌లోని ప్రతిష్టాత్మక రాయల్ అకాడమీ ఆఫ్ డ్రామాటిక్ ఆర్ట్స్ లో నటనలో శిక్షణ పొందింది. అటుపై 2019లో కన్నడ చిత్రం -బీర్బల్ ట్రైలజీ- తో చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టింది. అనంతరం -సప్త సాగరదాచే ఎల్లో- వంటి భావోద్వేగభరితమైన చిత్రాల ద్వారా నటిగా తనదైన ముద్ర వేసింది. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ



విమర్శకుల ప్రశంసలు అందుకుంది. -కాంతార: చాప్టర్ 1- చిత్రం రుక్మిణి కెరీర్‌ను మలుపు తిప్పింది.

ాలుగో శతాబ్దపు యోధ యువరాణి -కనకవతి- పాత్ర కోసం ఆమె పడిన కష్టం సామాన్యమైనది కాదు. ఈ పాత్ర హావభావాలను, రాజసం ఉట్టిపడే నడకను ఒంట బట్టించుకోవడానికి షూటింగ్‌కు ముందే ప్రత్యేక వర్క్‌షాప్‌లలో పాల్గొంది. అంతేకాదు కత్తిసాము , గుర్రపు స్వారీ వంటి కఠినమైన విద్యలలో శిక్షణ పొందింది. తెరపై అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్‌లను పండించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ప్రస్తుతం రుక్మిణి వసంత్ భారీ పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటిస్తోన్న -డ్రాగన్- లో ఈ బ్యూటీనే హీరోయిన్. అలాగే కన్నడలో యశ్ నటిస్తోన్న మరో పాన్ ఇండియా చిత్రం -టాక్సిక్- లోనూ నటిస్తోంది. ఇలా ఒకేసారి రెండు భారీ ప్రాజెక్ట్ ల్లో నటించడంతో క్రేజ్ పీక్స్ లో ఉంది.



సాక్షి మాలిక్ అద్భుతమైన గ్లామరస్ లుక్‌లో తలదాచుకుంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965